కరీంనగర్ వార్త
గురువారం 2, ఫిబ్రవరి 2023
16 పేజీలు


## జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా యాస్మిన్ భాష బాధ్యతల స్వీకరణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి యాస్మిన్ భాష బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బాధ్యతలు స్వీకరించారు. వనపర్తి జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న యాస్మిన్ భాషను జగిత్యాల జిల్లా కలెక్టర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వనపర్తి జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలోనే నాగర్ కర్నూలు కలెక్టర్‌గా యాస్మిన్ భాష అదనపు బాధ్యతలు నిర్వర్తించారు.



2లో...

## కేజి టు పీజి క్యాంపస్‌ను ప్రారంభించిన మంత్రులు



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**
ఉద్యమ సమయంలో సిఎం కేసీఆర్ చెప్పిన హామీలు సాకారం అవుతున్నాయని అందుకు తార్కాణమే గంభీరావుపేట కేజి టు పీజి క్యాంపస్ అని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. మన ఊరు మన బడిలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్మించిన కేజి టు పీజి క్యాంపస్‌ను బుధవారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మంత్రులు క్యాంపస్‌లోని కిండర్ గార్డెన్ నుంచి పీజి కళాశాల బ్లాక్‌లు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీతో పాటు వివిధ విభాగాలను పరిశీలించారు.




2లో..

- విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు మన ఊరు మన బడి
- గంభీరావుపేట క్యాంపస్‌కు ఆచార్య జయశంకర్ పేరు
- క్యాంపస్ ఏర్పాటులో కొండూరు సంకేత్ కృషి ఎనలేనది
- వెయ్యి మంది భోజనం చేసేలా అతిపెద్ద డైనింగ్ హాల్ ఏర్పాటు
- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు

## బొగ్గు ఉత్పత్తిలో దూసుకుపోతున్న ఆర్జీ-I

- 93.3శాతం వార్షిక ఉత్పత్తితో సింగరేణిలోనే నెంబర్ వన్
- గడిచిన 10 నెలల్లో ఆర్జీ I నుంచి 36,59,049 టన్నులు ఉత్పత్తి
- ఆర్జీ I ఏరియా బొగ్గు ఉత్పత్తిలో సింహభాగం ఓసిపి 5
- 69 రోజుల ముందుగానే లక్ష్యాన్ని సాధించిన ఓసి ప్రాజెక్ట్‌కు మరో 5లక్షల టన్నులను అదనంగా నిర్దేశించిన యాజమాన్యం



2లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి ఆర్జీ 1 ఏరియా దూసుకుపోతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ 1 ఏరియానే ఇప్పటి వరకు సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో నెంబర్ వన్‌గా నిలుస్తోంది. ఇందుకు ఆర్జీ 1 ఏరియాలో నూతనంగా ఏర్పాటు అయిన ఓసిపి 5 ప్రాజెక్ట్ సింహభాగంగా నిలుస్తోంది. ఏరియా నుంచి జరిగే ఉత్పత్తిలో ఈ ఎంతో ప్రాజెక్ట్ కీలకంగా వ్యవహరిస్తోంది. ఓసిపి 5 ప్రాజెక్ట్‌కు యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రెండు నెలల కంటే ముందుగానే సాధించింది.

## జగిత్యాల జిల్లాలో 70 కిలోల గంజాయిని పట్టుకున్న పోలీసులు

- గంజాయిని తరలిస్తున్న అంబులెన్స్ స్వాధీనం
- 4 వ్యక్తులు అరెస్ట్, నాలుగు సెల్‌ఫోన్లు, రూ.3050/- నగదు స్వాధీనం
- జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోకపోవడంతో గంజాయి అమ్మకానికి ఒడిగట్టినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ పేర్కొన్నారు.





16వ పేజీలో...

## అక్రమ దందాలకు అడ్డేది..?



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
మెట్‌పల్లి పట్టణ పరిధిలో నేరాలు తగ్గుముఖం పడుతున్నా గంజాయి, పేకాట, మట్కా, బెట్టింగుల జోరు తగ్గడం లేదు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఉన్న కొందరు వీటికి బానిసలవుతున్నారు. పోలీసు ఉన్నతాధికారుల పటిష్టమైన నిఘా ప్రణాళిక లేకపోవడంతో మెట్‌పల్లి డివిజన్ పరిధిలో గంజాయి, పేకాట, మట్కా, బెట్టింగ్ లాంటి కార్యకలాపాలను నియంత్రించాలని ఆదేశాలు జారీ చేస్తున్నా వాటిని నియంత్రించాల్సిన కిందిస్థాయి సిబ్బంది పట్టించుకోకపోవడంతో అవి జోరందుకున్నాయి.

- గంజాయికి అలవాటు పడి చెడిపోతున్న యువత
- పేకాటతో బతుకులు రోడ్డుపాలవుతున్నాయి
- పట్టించుకోని సంబంధితాధికారులు

2లో..

# కేజి టు పీజి క్యాంపస్‌ను ప్రారంభించిన మంత్రులు






మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ జనహితమే అభిమతంగా పాలన సాగిస్తూ వారి మనసులు గెలుచుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ సిద్దించిన తరువాత కేజీ టూ పీజీ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని సిఎం కెసిఆర్ చెప్పడం జరిగిందన్నారు. సిఎం ఇచ్చిన హామీ ప్రతి రూపమే కేజీ టూ పీజీ క్యాంపస్ అన్నారు. విద్యా పరంగా అభివృద్ది చెందిన దేశాలే అభివృద్ది సాదిస్తున్నాయని తెలిపారు. సిఎం కెసిఆర్ సారధ్యంలో కేజీ నుంచి పిజీ వరకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్య, జ్ఞానం అపురూపమైనదని, దొంగిలించలేనిదని పెర్కోన్నారు. దేశంలోని 28 రాష్ట్రాలలో చిన్న వయసు రాష్ట్రం తెలంగాణ అని ఏ రాష్ట్రంలో లేని విదంగా అభివృద్ది, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. జనహితమే అభిమతంగా అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ది చెందుతోందన్నారు. సిఎం గొప్ప సంస్కరణలు చేపట్టి పాలన వికేంద్రీకరణతో పథకాలను ప్రజల చెంతకు చేర్చారని అన్నారు. విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు సిఎం కెసిఆర్ మన ఊరు మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మంత్రి కెటిఆర్ వివరించారు. కేజీ టూ పీజీ క్యాంపస్ ఏర్పాటులో కొండూరు సంకేత్ కృషి ఎనలేనిదని ఆయనకు అబినందనలు తెలిపారు. విమర్శలు సులభమని మంచి పనులు చేసి పేద ప్రజల మనసు గెలుచుకోవడం కష్టమన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఐ క్యాంపు కంటి వెలుగు కార్యక్రమని చెప్పారు. మనసున్న నాయకుడు కెసిఆర్ కాబట్టే కంటి వెలుగుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తిరుపతి, షిర్డీలో బోజన శాలలు ఎలా ఉన్నాయో అదే విదంగా కేజీ టూ పీజీ క్యాంపస్‌లో 1000 మంది ఒకెసారి బోజనం చేసేలా అతి పెద్ద డైనింగ్ హాల్ ఏర్పాటు చేశామన్నారు. గంభీరావుపేట కేజీ టూ పీజీ విద్యా సంస్థల క్యాంపస్‌కు తెలంగాణ సిద్దాంత కరనత ఆచార్య జయశంకర్ పేరు పెట్టడం జరిగిందన్నారు.

**- దేశంలోనే తొలి కేజీ టూ పిజీ క్యాంపస్ గంభీరావుపేటదే..**
**- విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

ప్రభుత్వ రంగంలో దేశంలో ఎక్కడ కూడ గంభీరావుపేట కేజీ టూ పిజీ లాంటి విద్యా సంస్థల క్యాంపస్ ఉండదని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గంభీరావుపేట పిజీ టూ పిజీ క్యాంపస్ తెలంగాణకే స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో 12 కాంపోనెంట్‌లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్దిని 7300 కోట్లతో 26 వేల స్కూల్‌లను మూడు విడతలలో అభివృద్ది చేస్తున్నామని తెలిపారు. తొలి విడతలో 3509 కోట్లతో 9 వేల స్కూల్‌లను అభివృద్ది చేయడం జరుగుతుందని మంత్రి కెటిఆర్ మార్గదర్శనంలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద పాఠశాలల్లో డైనింగ్ హాల్ కూడ ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. సిఎం కెసిఆర్ దిశా నిర్దేశంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోదన చేస్తున్నామని తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో డిజిటల్ బోదన చేస్తున్నామని, 5 వేల మంది విద్యార్థులకు విదేశాలలో విద్య అభ్యసించేందుకు ఆర్థిక సహకారం చేసిన ఏకైన ప్రభుత్వం తెలంగాణ అన్నారు. కేజీ టూ పిజీ క్యాంపస్ నిర్మాణం తోడ్పాటు అందించిన రహెజా, దివిస్, ల్యాబరేటరీ, గివ్ తెలంగాణ, ఎంఆర్ఎఫ్ ప్రతినిదులకు మంత్రులు కెటిఆర్, సబితలు సన్మానం చేశారు. చివరగా మంత్రులు పిల్లలతో కలిసి బోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, శాసనమండలి సభ్యులు రఘోత్తంరెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రాష్ట్ర పవర్‌లూం కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, విద్యా సంక్షేమం, సదుపాయాల సంస్థ చైర్మన్ రావుల శ్రీదర్‌రెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, రైతు బందుసమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా విద్యాదికారి రాదాకిషన్ తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ దందాలకు అడ్డేది..?

మొదటి పేజీ తరువాయి...

వట్టణ కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పేకాటకు ఏది సాటిరాదు అన్నట్లుగా నిర్వహకులు దానిపై మొగ్గుచూపుతున్నారు. పేకాట ఆడే వారి కోసం గాలిస్తూ వారికి ఎర వేస్తున్నారు. గతంలో పేకాట ఆడేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్ళే ఔత్సాహికులకు ప్రస్తుతం శివారు కాలనీలతో పాటు వట్టణం నడిబొడ్డున ఆడుతున్నారు. ఈ ఆటకు హద్దు ఆదువు లేకపోవడంతో సామాన్య ప్రజలతో పాటు ప్రజలకు కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు సైతం దీనిపై ఆసక్తి చూపుతున్నారు. సామాన్య ప్రజలతో ప్రజాప్రతినిధులు పేకాట ఆడటం ఏమిటని ప్రజలు నవ్వుకునేలా చేస్తుంది వారి వైఖరి.గతంలో కూడా పేకాట ఆడుతూ ప్రజాప్రతినిధులు దొరికిన ఘటనలు సైతం ఉన్నాయి. మెట్‌పల్లి వట్టణంలో ముఖ్యంగా హైపై ఇళ్లల్లో పేకాట జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కచ్చితమైన సమాచారం లేక పోలీసులు ఆ దిశగా అడుగులు వేయడానికి జంకుతున్నారు.

వట్టణ కేంద్రంలో జోరుగా గంజాయి, పేకాట మట్కా వ్యాపారాలు..: వట్టణ కేంద్రంలో గంజాయితో పాటు మట్కా, పేకాట సైతం జోరుగా సాగుతున్నాయి. ఈ వ్యాపారాలను నమ్ముకున్న కొందరు తమ వలుకుబడి ఉపయోగించి వ్యాపారాలు జరుపుతున్నట్లు సమాచారం. వీరికి రాజకీయ నేతల అండదండలు సైతం లేకపోలేదు. ఆడదవడద పేకాట, మట్కా నిర్వహిస్తున్న వారుపోలీసులకు దొరికిన కఠిన చర్యలు లేకపోవడంతో వారు ఇలా వెళ్ళి అలా వస్తున్నారు. తిరిగి వారు పాత పాట పాడినట్లుగా ఈ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. పేకాట నిర్వహిస్తున్న వారిపై గుట్కా, గంజాయి వ్యాపారం చేస్తున్న వారిపై కఠినమైన కేసులు పెట్టకపోవడంతో వారు జైలుకి వెళ్లకుండా బెయిల్‌పై బయటకు వస్తున్నట్లు తెలుస్తుంది. ఎవరైతే ఇటువంటి అక్రమ వ్యాపారాలు చేస్తున్నారో పేకాట నిర్వహించే వారు పోలీసులకు పట్టుబడితే వారిపై కఠినమైన సెక్షన్‌లు పెట్టాలని పెట్టకపోవడంతో వారు వెంటనే బయటకు వస్తున్నారాని ఇటువంటి వ్యాపారాలన్ని చేస్తూ యువతను తప్పు దారుల్లో నడిపిస్తూ సమాజానికి నష్టం కల్గిస్తున్నారు. పేకాట స్థావరాలు నిర్వహిస్తున్న వారిపై కఠినమైన సెక్షన్‌లు పెట్టి జైలుకు వంపి యువత చెడు మార్గం వైపు ప్రయాణించకుండా కాపాడాల్సిన బాధ్యత సంబంధితాధికారులకు ఉందని నిర్వహిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.



**చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన సహించేది లేదు : డిఎస్పి వంగ రవీంధర్‌రెడ్డి**

చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన సహించేది లేదని మెట్‌పల్లి డిఎస్పి వంగ రవీంధర్‌రెడ్డి తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రత్యేక శ్రద్ద వహించాలని తెలిపారు. పేకాటపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు.

# జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా యాస్మిన్ భాష బాధ్యతల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి...


విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండే యాస్మిన్ భాషా గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రథమ సంయుక్త కలెక్టర్‌గా పనిచేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్ట భూసేకరణ కీలకంగా వ్యవహరించారు. రాజీవ్ విద్యా మిషన్ పిఒగా,నారాయణపేట రెవెన్యూ డివిజన్ అధికారి గానూ పని చేశారు.



# బొగ్గు ఉత్పత్తిలో దూసుకుపోతున్న ఆర్జీ-I

మొదటి పేజీ తరువాయి...

సింగరేణి ఆర్జీ 1 ఏరియాకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన 39,20,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో ఇప్పటి వరకు 93.3శాతం ఉత్పత్తి జరిపి సంస్థలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోంది. ఆర్జీ 1 తరువాత రెండవ స్థానంలో 90.4శాతంతో ఇల్లందు, మూడవస్థానంలో 89.8శాతంతో మణుగూర్ ఉన్నాయి. గడిచిన 10 నెలల్లో (ఏప్రిల్ ప్రారంభం నుంచి జనవరి ముగింపు) వరకు 31,71,888 టన్నుల బొగ్గు ఉత్పత్తి తీయాల్సి ఉండగా, లక్ష్యాన్ని అధిగమించి 36,59,049 టన్నులతో 115శాతం ఉత్పత్తి జరిపింది. అంటే లక్ష్యం కంటే అదనంగా 4,87,161 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసింది. అయితే ఆర్జీ 1కు నిర్దేశించిన వార్షిక లక్ష్యం సాధించాలంటే మరో 2,60,951 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంది. జనవరి మాసంలో ఆర్జీ 1 ఏరియా 3,48,288 టన్నులకు గాను 4,13,670 టన్నులతో 119శాతం ఉత్పత్తి జరిపింది. ఇందులో కేవలం ఓసిపి 5 ప్రాజెక్ట్ నుంచి 3,05,764 టన్నులతో 127శాతం ఉత్పత్తి జరిపింది. వార్షిక సంవత్సరం ముగింపునకు మరో రెండు నెలల గడువు ఉండగా, ఆర్జీ 1కు నిర్దేశించిన లక్ష్యంలో మిగిలిన బొగ్గు ఉత్పత్తి అతి సునాయాసంగా తీయవచ్చు. అంతేగాకుండా ఈ రెండు నెలలో జరిపే ఉత్పత్తితో లక్ష్యాన్ని అధిగమించి ఉత్పత్తులు సాధించి సింగరేణిలోనే ఆర్జీ 1 ఏరియా ఓవరాల్‌గా ఈ వార్షిక సంవత్సరం నెంబర్ వన్‌గా నిలిచేందుకు అవకాశాలు ఉండగా, యాజమాన్యం ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5 ప్రాజెక్ట్‌కు నిర్దేశించిన లక్ష్యాల్లో మార్పులు చేసింది. ఆర్జీ 1 ఏరియాకు ఈ వార్షిక సంవత్సరం 39,20,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించగా, అందులో కేవలం ఓసిపి 5 ప్రాజెక్ట్‌కే 25లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే ఓసిపి 5 ప్రాజెక్ట్ ఈ వార్షిక సంవత్సరంలో దానికి కేటాయించిన లక్ష్యాన్ని 69 రోజుల ముందుగానే సాధించింది. దీంతో యాజమాన్యం మరో 5లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అదనంగా ఓసిపి 5 ప్రాజెక్ట్‌కు కేటాయించింది. కాగా ఈ వార్షిక సంవత్సరంలో ఆర్జీ 1 ఉత్పత్తి లక్ష్యం 39లక్షల నుంచి 44 లక్షల టన్నులకు పెరిగింది. అయితే ఆర్జీ 1 ఏరియా నుంచి జనవరి మాసంలో జరిగిన ఉత్పత్తి తరహాలో రానున్న ఫిబ్రవరి, మార్చి నెలాఖరు (వార్షిక సంవత్సరం ముగింపు) వరకు ఉత్పత్తి జరిగితే యాజమాన్యం అదనంగా కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాన్ని కూడా ఆర్జీ 1 ఏరియా సులువుగా చేధించగలుగుతుంది.



**ఇదే స్ఫూర్తిని కొనసాగించండి..: ఆర్జీ I జిఎం కల్వల నారాయణ**

సింగరేణి యాజమాన్యం ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాని సాధనకై ఇప్పటి వరకు జరిపిన బొగ్గు ఉత్పత్తి స్ఫూర్తిని మరో రెండు నెలలు కొనసాగించాలని ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ అన్నారు. ఇందుకు ఉద్యోగులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రెండు నెలల్లో అదనంగా కేటాయించిన మరో 5లక్షల టన్నులను కలుపుకొని ఆర్జీ 1 ముందు మరో 7లక్షల ఉత్పత్తి లక్ష్యం మిగిలుందని తెలిపారు. ప్రణాళికబద్దంగా ముందుకు సాగుతూ రానున్న రెండు నెలల్లో జనవరి స్ఫూర్తిని కొనసాగించి ఈసారి ఆర్జీ 1 ఏరియాను సింగరేణిలో నెంబర్ వన్‌గా నిలపాలని ఆయన ఉద్యోగులకు, అధికారులకు పిలుపునిచ్చారు.

# విధుల్లో చేరిన ఏఎల్‌పి జీయం వెంకటేశ్వర్లు

### జీయంతో పాటు అధికారుల సంఘం సన్మానం

రామగిరి,ఫిబ్రవరి01, ప్రభాతవార్త

రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు నూతన జనరల్ మేనేజర్‌గా కొప్పుల వెంకటేశ్వర్లును బుధవారం బాధ్యతలను స్వీకరించారు. రామగిరి మండలం లోని సింగరేణి సంస్థ ఆర్జీ3 జీయం కార్యాలయంకు చేరుకున్న ఏఎల్‌పి నూతన జీయంను ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వర రావు (టీవిరావు) శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం మిచ్చి శుభాకాంక్షలను తెలిపారు. అనంతరంగా ఏఎల్‌పి జీయంగా బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా ఏఎల్‌పి పిఓ కొలిపాక నాగేశ్వరరావు, ఓసిపి2 పిఓ మచ్చగిరి నరేందర్, తదితర అధికారులు నూతన ఏఎల్‌పి జీయంకు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం ఏఎల్‌పి జనరల్ మేనేజర్‌గా కె.వెంకటేశ్వర్లను మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ఏఎల్‌పి గనిని నిత్యం రక్షణలు పాలిస్తూ లక్ష్యాసాధనల దశగా తీసుకెళ్లా లన్నారు.అదే విధంగా ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందు లున్న తనకు తెలియ జేయా లన్నారు.



**అధికారుల సంఘం ఆధ్వర్యంలో**

మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు నూతన జనరల్ మేనేజర్‌గా కొప్పుల వెంకటేశ్వర్లను బుధవారం బాధ్యతలను స్వీకరించగా అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చగిరి నరేందర్ ఆధ్వర్యంలో అధికారులు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛమించ్చి శుభాకాంక్షలను తెలిపారు. ఈకార్యక్రమంలో చంద్రమౌళి, నాగేశ్వర్‌రావు, కోల శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి మహిళలు అంటే గౌరవం లేదు

### బిజెపి మహిళ మోర్చ నాయకురాలు అనసూర్య

పెగడపల్లి - ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీకి మహిళంటే గౌరవం లేదని బిజెపి మహిళ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతకింది అనసూర్య విమర్శించారు. పెగడపల్లి మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా గిరిజన ఆడబిడ్డ అని చూడకుండా వ్యతిరేఖ ఓటు వేసి బిఆర్ఎస్ నాయకులు నిజ స్వరూపాన్ని చాటుకున్నార్నారు. 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక మహిళ మంత్రి కూడ లేదన్నారు. రాజ్యాంగబద్దమైన పదవిలో ఉండి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మహిళల పట్ల అనుచిత వాఖ్యలు చేయటాన్ని పూర్తిగా ఖండించారు. పదవిలో ఉండి మహిళలపై అనుచితంగా మాట్లాడిన వారితో సీఎం క్షమాపణలు చెప్పించాలన్నారు. మహిళల పట్ల బిఆర్ఎస్ నాయకులు గౌరవంగా ఉండేలా నాయకులకు సూచించాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం, మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, నాయకులు చింతకింది కిషోర్, దండు మహేశ్ తదితరులు ఉన్నారు.

## ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా నల్లాల అఖిల్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా మండలంలోని రెవెల్లి గ్రామానికి చెందిన నల్లాల అఖిల్‌ని నియమిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి విద్యార్థి విభాగాన్ని పటిష్టం చేస్తానని తెలిపారు.

## ఘనంగా ఆర్ఎంపి మాటేటి రాజు జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో ఆర్ఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ఎంపి సీనియర్ వైద్యులు మాటేటి రాజు 56 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓదెల మండల ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సంఘ సభ్యులు రాజుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఆర్ఎంపిగా ప్రజలకు ఎంతో సేవలు చేశారని, ఇన్ని సంవత్సరాలుగా ప్రజలకు సేవలు చేసిన రాజు ప్రజలకు ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ చైర్మన్ ఆర్ఎంపి డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఆర్ఎంపి డాక్టర్లు ఎండి సర్వర్, చెరుకు మల్లేశం, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యము కోసమే ప్రభుత్వం ప్రయత్నం

### వైస్ ఎంపిపీ గాజుల గంగాధర్

పెగడపల్లి - ప్రభాతవార్త :



ప్రజల ఆరోగ్యము కోసమే ప్రభుత్వం ప్రయత్నము చేస్తుందని వైస్ఎంపిపీ గాజుల గంగాధర్ అన్నారు. మండలంలోని ఐతపల్లి గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సూ కోసం పని చేస్తుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు రహీం, నాయకులు గోలి సురేందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, వెంకట్ రెడ్డి, విజయ్‌యాదవ్, జేరిపోతుల శ్రీనివాస్, తడగొండ సాగర్, లచ్చయ్య, రమ, రజియా, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



ఆర్‌బివిఆర్ఆర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యాక్షుడిగా ఎన్నికైన గన్ను మహేశ్వర్ రెడ్డిని కాట్నపల్లి రెడ్డి కులస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్డి కుల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొండగట్టు డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు తాడ వీరారెడ్డి, పాల డెయిరి చైర్మెన్ గన్ను నరసింహారెడ్డి,వార్డు సభ్యులు గన్ను జైపాల్ రెడ్డి, విద్యాకమిటి చైర్మెన్ ఒరుగంటి వెంకట్‌రెడ్డి, గన్ను లింగారెడ్డి, ఒరుగంటి రాజిరెడ్డి, గన్ను వెంకట్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, గుర్రాల సత్యనారాయణ రెడ్డి, తాడ లక్ష్మారెడ్డి, తురగ ఎల్లా రెడ్డి, ఒరుగంటి ప్రభాకర్ రెడ్డి, గన్ను రాజేశ్వర్ రెడ్డి, జీరెడ్డి రాజిరెడ్డి, గుర్రాల రాజేశ్వర్ రెడ్డి, గన్ను ఆరవింద్‌రెడ్డి, గన్ను అనిల్ రెడ్డి, గన్ను సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మతంపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్యకళ్యాణను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. అనంతరం స్వామివారి గరుడ వాహన సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట పల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరి కొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కంటి వెలుగును సద్వినియోగపరచుకోవాలి

### -మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



కంటి వెలుగును ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు బాలికల ఉన్నత పాఠశాలలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుండి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నిత్యం ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పాలనను కొనసాగిస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు అనేక హామీలను ప్రజలకు చేరవేస్తూ వారి బాగోగులే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, కేసీఆర్ కిట్లు, రైతుల సంక్షేమం కోసం అడుగు ముందునుండి మొదలుకొని పంట డబ్బులను బ్యాంకులో జమ చేసేంతవరకు అండగా నిలుస్తున్నారని అన్నారు. వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతులు, బోదెకాలు లాంటి వారికి పెన్షన్లు అందిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిషాద్‌రఫీక్, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సాజిద్, మెడికల్ క్యాంపు అధికారులు డాక్టర్ శ్రీజ, హెచ్ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, వార్డు ఆఫీసర్స్ రమేష్, ఏఎన్ఎంలు శారద, రమ, ఆర్‌పిలు మంజుల, ఆశా వర్కర్లు స్వప్నలతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థినీల ఆత్మహత్యయత్నం

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని సిరికొండ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినీలు ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతికి చెందిన ఒక విద్యార్థినీ, 10వ తరగతికి చెందిన మరో విద్యార్థినీ ఇద్దరు మధ్యాహ్న భోజన సమయంలో ఆహారంలో ఎలుకల మందు కలుపుకొని తిన్నారు. ఈ క్రమంలో ఇద్దరు విద్యార్థినీలు తిన్న కొద్ది సేపటికే వాంతులు చేసుకొని అపస్మారక స్థితికి చేరుకున్నారు. వారిని గమనించి ఉపాధ్యాయులు కోరుట్ల ఏరియా ఆస్పత్రికి తరలించగా, ఉన్నత చికిత్స అక్కడి నుండి జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరు విద్యార్థులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలుపగా, విద్యార్థినీలు ఆత్మహత్య యత్నానికి గల కారణాలు తెలియరాలేదు.

## మరణించిన ఆశా వర్కర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి సుద్దాల దేవయ్య

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని బత్తుల పద్మ కరీంనగర్‌లోని సుభాష్‌నగర్ పిహెచ్‌సిలో ఆశా వర్కర్ పని చేస్తున్న పద్మ గత కొద్ది రోజుల క్రితం మరణించిన విషయాన్ని తెల్సుకుని వారి కుటుంబాన్ని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య గుమ్లాపూర్‌లో పరామర్శించారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి దీనాస్థితిలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆ కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుక శ్రావణ్ కుమార్, బత్తుల లక్ష్మీనారాయణ, లింగంపల్లి కళ్యాణ్, శ్రీనివాస్,సంతోష్, పాల్గొన్నారు.

# పత్తిరైతుకు మద్దతు ధర రూ.15వేలు చెల్లించాలి

మంథని - ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిరైతులు పత్తికి కనీస మద్దతు ధర కూడ లేకపోవటంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పత్తికి క్వింటాళుకు రూ.15వేల రూపాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గం ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మంథని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేవంలో ఆయన మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్ట పడి పంట చేతీకి వచ్చిన తరువాత పత్తికి మద ్దతుధరను తగ్గించటంతో రైతులు ఆవేదన చెందుతున్నారని జిల్లాలో వర్షాలు ఎక్కువగా కురియటంతో పత్తి దిగుబడి ఎక్కువరాక



కూలీలకు ఎక్కువ ధరలు చెల్లించి పత్తిని ఇంటికి తీసుకవస్తే రైతులకు కనీస గిట్టు బాటు ధర రాక పోవటంతో రైతులు ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. పత్తి ధరను దళారులు రోజు రోజుకు తగ్గిస్తూ పత్తి రైతు లను దిగాలు పడేవిధంగా చేసు ్తంద న్నారు. ప్రభుత్వం పత్తిధరను క్వింటా లుకు రూ.15వేలు చెల్లించి కొనుగోలు చేయా లని ఆయన డిమాండ్ చేశారు. పత్తిరైతులకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ రైతుల వెంట ఉండి పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండె రాజయ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు మెండె లక్ష్మి, మండల అధ్యక్షుడు మేదరవేన ఓడెలు, మహాముత్తారం మండల అధ్యక్షుడు అందె భాస్కరాచారి, ముత్తారం మండల ఆధ్యక్షుడు నీరుమల్ల రాజబాబు, కాటారం మండల అధ్యక్షుడు చీర్ల మల్లారెడ్డి, జిల్లా యువత నాయకుడు బడుగు మహేశ్ పాల్గొన్నారు.

## తెలంగాణ కళాకారులను ప్రోత్సహించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడ్డాక తెలంగాణ ప్రాంతంలోని కళాకారులు సినిమాల్లో రాణిస్తున్నారని, వారిని తెలంగాణ ప్రాంతవాసులంతా ప్రోత్సహించాలని వడ్లకొండ రవి అన్నారు. స్థానిక సినారే కళాభవన్‌లో "రెబల్స్ ఆఫ్ తుపాకుల గూడెం" మూవీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రెబల్స్ ఆఫ్ తుపాకుల గూడెంలో 40మంది తెలంగాణ ప్రాంత యువకులు నటించారని, ఈ చిత్రం షూటింగ్ ఏటూరి నాగారం పరిసర ప్రాంతాల్లో రూపుదిద్దుకొని ఈ నెల 3న ప్రపంచ వ్యాప్తంగా కోరుట్లతో కలుపుకొని 2వందల సెంటర్లలో విడుదలౌతుందన్నారు. ఈ మూవీని కోరుట్ల ప్రాంత ప్రజలంతా తిలకించి ఆదరించాలన్నారు. ఈ కార ్యక్రమంలో బహుజన గళం లింగంపెల్లి నరేష్, సినిమా హీరో, హీరోయిన్ శ్రీకాంత్ రాథోడ్, జైత్ర ముఖాణా, నిర్వాహకులు కాసర్ల శ్యామ్, మణిశర్మ, సంతోష్, జైదీప్, శ్రీకాంత్, స్థానిక నాయకులు చెన్న విశ్వనాథం, బింగి వెంకటేష్, సుతారి రాములు, బింగి రాకేష్, జనీల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రశ్మీధర్ తేజ బీఈడీ, డీఈడీ కళాశాల స్వాగతోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని రశ్మీధర్ తేజ బీఈడీ, డీఈడీ కళాశాల స్వాగతోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ క్రమశిక్షణతో బీఈడీ, డీఈడీ కోర్సును నేర్చుకోవాలని, విద్యార్థి ఎల్లప్పుడు స్కిల్స్‌తో విద్యను అభ్యసిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం కళాశాల యాజ మాన్యం ప్రిన్సిపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సంయుక్త, అధ్యాపకులు శ్రీనివాస్, శంకర్, రమేష్, పోతుగంటి లక్ష్మీనారాయణ, అజీజ్, నటరాజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి సర్వేను అడ్డుకున్న ప్రభావిత గ్రామస్తులు

రామగిరి,జనవరి01, ప్రభాతవార్త



రామగిరి మండలంలని సింగరేణి సంస్థ వీస్తరణ కొరకు 70ఎకరాల భూమిని సర్వే చేయడంకు బుధవారం రాజపూర్, రామయ్యపల్లి గ్రామాల్లోకి రావడంతో గ్రామస్తులు అడ్డుకోవడం జరిగిందని రాజపూర్ సర్పంచ్ పాశం ఓదేలు తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 వీస్తరణలో భాగంగా గతంలో సేకరించి 708 ఎకరాల్లో జరిగిన అన్ని రకాల ప్రభుత్వ పథకాల్లో అనేక అన్యాయం జరిగిందన్నారు. దానికి ప్రస్తుతం న్యాయం చేయాలని గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచులు నరేష్, సంపత్, వివిధ నాయకులు లింగం రాజయ్య, సంజీవ్, సురేష్, తదితరులున్నారు.

## శ్రీ ముత్యాల పోచమ్మ జాతర మహోత్సవానికి మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఆహ్వానం

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని స్థానిక శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ జాతర తేది.2023 ఫిబ్రవరి 06న జరిగే మహోత్సవానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికను బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు దసర్థి తిరుపతి,వైస్ ఎంపిపి జోగినిపల్లి సుసింధర్,మూల శ్రీనివాస్,నగునూరి రామకృష్ణ,కేలేటి పోషరాజు,పోగుల తిరుపతి,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాల సందర్శన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని సర్పరాజ్‌పూర్ గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి నాగమణి సందర్శించారు.ఈమేరకు కాండం తోలుచు పురుగు ఉదృతి ఎక్కువ ఉన్నందున రైతులు తాగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానవేణి సాయమ్మ మల్లయ్య,ఎఈఓ మమత,రైతులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## మద్దికుంటలో ఘనంగా బోనాల పండుగ

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



మండలంలో మద్దికుంట, అల్లిపూర్ గ్రామంలో భూలక్ష్మీ,మాలక్ష్మీ, బొడ్రాయి ఎదురు కొలువును బుధవారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే గ్రామ మహిళలు బోనాన్ని నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల్లతో ఊరేగింపుగా గ్రామ దేవతల విగ్రహాల వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. పంటలు సమృద్ధిగా పండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలను గ్రామ ప్రజలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గడ్డం వసంతమోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఆవుల వెంకటేష్, వార్డు సభ్యులు మీస చంద్రయ్య, కోమిటిరెడ్డి తిరుమల, పుట్ట శారదసదయ్య గ్రామప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ll2శాతం బొగ్గు ఉత్పత్తి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా నుంచి జనవరి మాసంలో 112శాతం బొగ్గు



ఉత్పత్తి సాధించినట్లు జిఎం ఎ.మనోహర్ తెలిపారు. బుధవారం స్థానిక జిఎం కార్యాలయంలోని సమా వేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్ల డించారు. ఆర్జీ 2 ఏరియాకు జనవరి మాసంలో 7,52,700 టన్నులను నిర్దేశించగా 8,41,663 టన్నులు సాధించినట్లు తెలిపారు. 48,45,000 క్యూబిక్ మీటర్లకు గాను 48,89,887 క్యూబిక్ మీటర్లతో 101శాతం ఓవర్ బర్డెన్ వెలికి తీసినట్లు తెలిపారు. ఓసిపి 3 సిహెచ్‌పి నుంచి 8,14,680 సిహెచ్‌పి నుంచి 8,14,680 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. వకీలుపల్లి గనిలో 119శాతం బొగ్గు ఉత్పతి సాధించడం, వంద శాతానికి పైగా ఉత్పత్తి సాధిస్తున్న ఏరియా ఉద్యోగులందరిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రెండు నెలల కాలంలో ఇదే స్ఫూర్తితో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు,

డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి భాయి తదితరులున్నారు.

## ఇంటి వద్దకే కళ్యాణలక్ష్మీ చెక్కులు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని చెంజర్ల గ్రామంలో పలువురు పేద కుటుంబా లకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకే మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ స్వయంగా వెళ్లి చెక్కులను బుధవారం అందజేశారు. దీంతో పేద ప్రజలకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ బోళ్ల వేణుగోపాల్, ఎంపీటీసీ రేణుకగణేష్, బిఆర్ఎస్ నాయకులు ఎండి గౌస్‌పాషా, పడాల శంకరయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# తల్లులు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి

## జగిత్యాల రూరల్ సూపర్వైజర్ లావణ్య

జగిత్యాల,ప్రభాతవార్త : తల్లులు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని జగిత్యాల రూరల్ సూపర్వైజర్ లావణ్య అన్నారు. టిఆర్‌నగర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఎల్ఎంసి కమిటీ సమావేశం,6 నెలలు దాటిన పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు,పిల్లలు తప్పని సరిగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చి పోషకాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో 0 నుండి 5 సంవత్స



రాల పిల్లల ఎత్తు,బరువు,భూజము చుట్టుకొలత ప్రతినెల తీసి వారి పోషణ స్థాయిని తల్లి దండ్రులకు వివరించడం జరుగు తుందన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో కొత్తగా నమోదైన గర్భిణీలు ఎలాంటి జాగ్రత్తలు తీసు కోవాలో ఎలాంటి పోషకాహారాన్ని తీసుకోవాలో అనే విషయంపై అంగన్వాడీ టీచర్లు అవ గాహన కల్పిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీ నుండి రెండు సంత్స రముల పిల్లల దశ వరకు 1000 రోజుల ప్రాముఖ్యతపై తల్లులకు అవ గాహన కల్పించారు. అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వనిత,ఆశా కార్యకర్త మంజుల,తల్లులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నల్లగొండ నృసింహుని బ్రహ్మోత్సవాలు

### శుక్రవారం కళ్యాణం ఆదివారం రథోత్సవం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ నృసింహుని బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ బ్రహ్మోత్సవాలకు వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారు. స్వామివారికి పట్టెనామాలు,కోరమీసాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. కొండ పైన ఆలయంకు వెళ్లి దర్శించుకోలేని వారు కొండ క్రింది భాగాన వృధ్ధులకు,వికలాంగులకు వీలుగా3 దర్శించుకోవడానికి అనువుగా క్రింద ఒక ఆలయం వుంది. ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతోంది. రథోత్సవానికి పెద్దఎత్తున భక్తులు హాజరవుతారు.

## రోడ్డు మరమ్మత్తులు చేయించిన ఎస్సై అజయ్

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో జరిగే బ్రహ్మోత్సవాలకు వచ్చే పోయే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండ మండలం లోని స్థానికుల సహా యంతో బీర్‌పూర్ ఎస్సై అజయ్ ఆధ్వర్యంలో బీర్‌పూర్ ఘాట్ రోడ్‌లో (మొరం) మట్టిని పోసి ఘాట్ రోడ్డుపై గుంతలు లేకుండా పూడ్చారు. ఆర్ఎండి అధికారులు చేయలేని పని ఎస్సై అజయ్ చేయడం సంతోషనీయ విషయమని స్థానికులు ఎస్సైని కొనియాడారు.

## సంజీవ ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ నాగేశ్వర ఆలయం వద్ద ఈనెల 16వ తేదినా ఏర్పాటు చేయనున్న సంజీవ ఆంజనేయ స్వామి విగ్రహం నిర్మాణం కొరకు బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వాములతో పాటు శంకుకు అభిషేకం చేసిన స్థానిక సర్పంచ్ మూల సుమలత,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్ రహమాన్. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి,గురు స్వామి,కట్కూరి ఆంజనేయులు,పెద్దనేని రాగన్న,తాడేపు లింగన్న,దసర్థి,పూర్ణచందర్,చుక్క సుధాకర్,ఆది రాయమల్లు,కొత్తపెల్లి గంగాధర్,సాంబశివ,నాగేశ్వర స్వామి,భక్తులు,శివదీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్లం స్టోరీ టెల్లింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన గొల్లపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థిని వైశ్విక

గొల్లపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధనా సంస్థ,ఇంగ్లీష్ భాషా ఉపాధ్యాయుల సంఘం (ఎల్టా),భర్తీ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన పోటీలలో గొల్లపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన కాస వైశ్విక జిల్లా స్థాయిలో జగిత్యాలలో జరిగిన స్టోరీ టెల్లింగ్ పోటీలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 13న భారత కోకిల సరోజిని నాయుడు జయంతి రోజున హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో వైశ్విక పాల్గొననుంది. "డ్రీమ్ అచీవర్స్" అనే కథను ఆంగ్లంలో ఆసక్తికరంగా వినిపించేందుకు గాను బహుమతి లభించింది. స్పెల్ విజర్డ్ పోటీలో పాఠశాలకు చెందిన చింతపండు వైష్ణవి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. వీరికి మార్గ దర్శకులుగా పాఠశాల ఆంగ్లోపాధ్యాయులు జి.వి.రమణ,రాకేష్,ప్రవీణ్ వ్యవహరించారు. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికవడం పట్ల ఆనందంగా వుందని,విద్యార్థులు సరైన ప్రోత్సాహం అందిస్తున్నామని ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్‌కుమార్ అన్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ కే.నగేష్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎల్టా జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజశేఖర్, కార్యదర్శి ధరందీప్ కార్యవర్గ సభ్యులు శరత్ బాబు,ప్రేమలత, బాసిత్, హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## డానియల్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన వేముల సుభాష్

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన రెండు రోజుల క్రితం ఉరివేసుకొని చనిపోయిన ఉపారపు డేనియల్ కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా రూ.5 వేలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అందజేశారు. వారి వెంట జిల్లా కార్యదర్శి పెద్దనవేని శంకర్,మండల ఉపాధ్యాక్షుడు నగునూరి నర్సగౌడ్,కొడిమ్యాల రాజన్న,పోనకంటి కైలాసం,నగునూరి వెంకన్న,రహమత్ ఖాన్,సికిరి అంజన్న,నగునూరి నర్సగౌడ్,నక్క శంకర్,మల్లేష్,కొమురయ్య పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలి

బీర్‌పూర్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం మంగేలా గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ చుంచు శారదానరేంధర్,వైస్ ఎంపిపి బల్మూరి లక్ష్మణ్‌రావు,ఉప సర్పంచ్ వెంకటేష్,వార్డు మెంబర్స్,గ్రామ పంచాయతీ సెక్రటరీ,సిబ్బంది పాల్గొన్నారు.

## తీసుకున్న రుణాలు రైతులు సద్వినియోగించుకోవాలి

ధర్మపురి,ప్రభాతవార్త :



రైతులు తాము తీసుకున్న రుణాలను సద్వినియోగించుకోవాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వివిధ రైతులకు రుణాల కోసం రూపాయలు 3 లక్షల 20 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తే తక్కువ వడ్డీ వర్తిస్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు షేర్ల రాజేశం, డైరెక్టర్లు పెరుమాండ్ల ఎల్లగౌడ్, సిఈవో అయ్యోరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహోత్సవాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని పైడిమడుగు,గుమ్లాపూర్ గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయలలో శ్రీవారి బ్రహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహి స్తున్నారు. బ్రహోత్సవాల్లో భాగంగా శ్రీవారికి అర్చకులు నిత్యహోమం,పూర్ణహుతి,వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

మెటుపల్లి వార్త

# అమ్మక్కపేట సబ్‌స్టేషన్‌కు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు

### -సిఎండి గోపాల్‌రావుకి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట సబ్‌స్టేషన్‌కు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సిఎండి గోపాల్‌రావుకి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అమక్కపేట సబ్‌స్టేషన్‌కు రూ.50లక్షలతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసి గతనెల 31న స్థాపన ఏర్పాట్లు చేయడం హర్షణీయమన్నారు. అమ్మక్కపేట సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి అయినా పవర్ ట్రాన్స్‌ఫార్మర్ లేక ప్రారంభానికి నోచుకోలేదు. ఇట్టి విషయం ఇబ్రహీం పట్నం ప్రజాప్రతినిధులు గత నెలలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సిఎండి గోపాల్‌రావుకు ఎమ్మెల్యే ఫోన్‌లో ఇక్కడి విద్యుత్ సమస్యలు వివరించి తక్షణ మంజూరుకు ఏర్పాట్లు చేయ ల్సిందిగా కోరగా సాను కూలంగా స్పంది ంచారు. కొత్త 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యాక్టరీ నుండి అమ్మక్కపేటకు రవాణా అయింది స్థాపన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. త్వరలోనే పూర్తి స్థాయిలో ఫీడర్లు తదితర నిర్మాణ పనులు ముగించి అందుబాటులోకి తీసుకరావడానికి విద్యుత్ శాఖ కార్మికులు నిరంతరంగా పని చేస్తున్నారు.



## కళ్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మండప నిర్మాణానికి ఎంపిపి మారు సాయిరెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈమేరకు ఎంపిపి మాట్లాడుతూ కళ్యాణ మండప నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య అంజయ్య, ఉపసర్పంచ్ శ్రీధర్, ఎంపిటిసి పుష్పరాజరెడ్డి, నాయకులు మోహన్, తిరుపతి, రాజేష్, మహిపాల్, విడిసి అధ్యక్షుడు రమేష్, మానం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం భీష్మ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మత్స్యకార్మికుల పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు మైలారం గణపతి, ఉపాధ్యక్షుడు మైలారపు గోపి, ప్రధాన కార్యదర్శి పారిపెల్లి సంజీవ్, కోశాధికారి రాజగోపాల్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పౌర సరఫరాల మేనేజర్‌గా జితేంద్ర ప్రసాద్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సరఫరాల మేనేజర్‌గా జితేంద్ర ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మర్యాపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

## ఓసిపి 5ని సందర్శించి డిడిఎంఎస్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఓసిపి 5 ప్రాజెక్ట్‌ను డిడిఎంఎస్ కమలేష్ వర్మ బుధవారం సందర్శించారు. రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఓసిపి 5 బ్లాస్టింగ్‌లపై ధన్‌బాద్ డిజిఎంఎస్‌కు దరఖాస్తు చేయగా, డిడిఎంఎస్ కమలేష్ వర్మ ఈ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఓసిపి 5 బ్లాస్టింగ్, డస్ట్ సప్రెషన్, నాయిస్ కంట్రోల్ కోసం పాటించాల్సిన నిబంధనలు అమలులో ఉన్నాయా... లేదా అని వివరాలు సేకరించారు. వ్యూపాయింట్ నుంచి ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్‌ను పిలిపించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ మేనేజర్ గోవింద రావు, కాలరీ మేనేజర్ అనిల్ గబాలే తదితరులున్నారు.

## 'వార్త' కు స్పందన

### వరిపొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



'వరిపైరుకు మొగిపురుగు గండం' అనే శీర్షికతో మంథని ప్రాంతంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన సమగ్రంగా వార్త పత్రిక కథనం ప్రచురించటంతో స్పందించిన వ్యవసాయ అధికారులు బుధవారం మండలంలోని పలు గ్రామాల్లోని వరిపైరు పరిశీలించారు. మండలంలోని గుంజపడుగు, పుట్టపాక, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో మొగిపురుగు ప్రభావంతో వరిపైరు ఎండిపోయినవి వ్యవసాయ విస్తరణ అధికారులు శివ, సుధీర్, మధూకర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లార్వా కాండం కింది బాగంలో ఆశించటంతో మొగి చనిపోతుందని దీని నివారణ కోసం కార్బోఫ్యూరాన్ గుళికలు 3జి, 10కిలోలు ఎకరానికి అదేవిధంగా క్లోరాంత్రినిల్‌ప్రోల్ 4కేజీలు ఎకరానికి ఫిప్రోనిల్ 4కేజీలు ఎకరానికి లేదా క్లోరో ఫైరిపాస్ కార్టస్ హైడ్రోక్లోరైడ్ పిచికారి చేయాలని సూచించారు. వరి పెరుగుదలకు మడిలోని నీరు తీసి మరల వేయాలని అన్నారు. వరి పెరగటానికి 19-19-19 ఒక కిలో ఎకరానికి ఫార్ములా 6ను 5గ్రాసులు లీటరు నీటితో కలిపి పిచ్‌కార్ చేయాలని వారు రైతులకు సూచించారు.

## విజయవంతమైన 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ మొదటిరోజు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఫిబ్రవరి 1 నుంచి భాష పండితుల ఐక్య కార్యచరణ ఆధ్వర్యంలో 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో బుధవారం ప్రారంభమై విజయవంతమైంది. ఈ సందర్భంగా భాష పండితులు మాట్లాడుతూ భాష పండితుల పోస్టులు గత 25సం.ల నుంచి ఎస్‌జిటి వేతనంతో స్కూల్ అసిస్టెంట్ విధులు నిర్వహించడం జరుగుతుంది. భాష పండితుల పోస్టులు అప్‌గ్రేడ్, చేయనందుకు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించకపోవడం వల్ల 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పండితుల జాబ్ చార్ట్ ప్రకారం 6,7,8తరగతులు మాత్రమే బోధిస్తామని ముఖ్యమంత్రి భాష పండితులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ప్రభుత్వం స్పందించి భాష పండితులకు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు అల్లకట్టు సత్యనారాయణ, ఏనుగందుల రాజేంద్ర ప్రసాద్, రంగు శ్రీనివాస్, కట్కం నరేందర్, వేల్పుల స్వామి, దండే రాజేందర్, రంగు శ్రీనివాస్, కట్కం నరేందర్, పద్మావతి, జ్యోతి రజిని, శారద, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఆకుల జయంత్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతనంగా అధ్యక్ష కార్యవర్గం బుధవారం ఎనుకున్నారు. అధ్యక్షుడిగా ఆకుల జయంత్,ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవిణ్,కోశాధికారి కాయితి మహేందర్,సహాయ కార్యదర్శి రాపెల్లి భాస్కర్,కార్యవర్గ సభ్యులు అన్నారి,అల్లె రమేష్,జక్కని రాజ రమేష్,జాన దయనంద్,దాసరి శిరీషా,నాయిని బాబులను ఎనుకున్నారు.పలువురు కార్యవర్గన్ని అభినందించారు.

## యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షునిగా జక్కుల సాయి గౌడ్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా జక్కుల సాయి గౌడ్‌ను బుధవారం ఎన్నుకున్నారు. ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఈ నియామకాలను చేపట్టారు. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా జక్కుల సాయి గౌడ్‌తోపాటు ఖమ్మంపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పందుల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా చొప్పరి రవితేజ, కిసాన్ సెల్ అధ్యక్షులుగా ఇటికాల రమేష్, జనరల్ సెక్రటరీగా కూరాకుల సంతోష్, డిఎస్ఆర్ ప్రెసిడెంట్‌గా గద్దం రాజులను ఎన్నుకున్నారు. తమపై ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పదవులను అప్పగించిందని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యాని శివకుమార్, మైనార్టీ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, ఖమ్మంపల్లి ఉప సర్పంచ్ జన్నె శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అల్లం కుమారస్వామి, గద్దం రాజేశం, గద్దం గట్టయ్య, మాట్ల రవీందర్, అక్కపాక సతీష్, దుండ్ర మధూకర్, వేల్పుల రమేష్, అక్కపాక సమ్మయ్య, అక్కపాక స్వామి, దొమ్మటి రాజేందర్ తదితరులున్నారు.

## విద్యా రంగాలకు ప్రభుత్వం కృషి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని నాఫ్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్ అన్నారు. బుధవారం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో పలు అభివృద్ధి పనులను నాఫ్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్,జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు.ఈ సందర్భంగా నాఫ్కాబ్ చైర్మన్ మాట్లాడుతూ అన్ని రంగాలలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యాను అందజేయడం జరుగుతుందని అన్నారు.మున్సిపల్ పరిధిలోని 12 పాఠశాలలో 11లక్షల 50 వేల రుపాయలను వంటశాల,సోలార్ పవర్,నాలుగు డిజిటల్ బోర్డులు వంటి మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్,టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య,జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్,దార్నం అరుణ,ఎంఈవో దూస రఘుపతి,తదితరులు పాల్గొన్నారు.

# కల్లబొల్లి నాయకుల మాటలు నమ్మకండి: పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు,ప్రభాతవార్త :

పెద్దపల్లి నియోజకవర్గంలో కొంతమంది నాయకులు పనిగట్టుకొని కల్లబొల్లి మాటలు చెబుతూ తిరుగుతున్నారని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని వాళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎలిగేడు మండల పరిషత్ కార్యాలయంలో 73 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 73 లక్షల ఎనిమిదివేల 468 రూపాయల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డల పెళ్లి ఖర్చులకోసం కళ్యాణ లక్ష్మి అనే ఒక పథకం ప్రవేశపెట్టి ప్రతి ఆడబిడ్డ పెళ్లికి లక్ష 116 రూపాయలను అందిస్తున్న ముఖ్యమంత్రి దేశములోని ఒక కేసీఆర్ అని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతబంధు,రైతు బీమా




వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు పరిపాలనను ప్రజలు గ్రహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 200 ఉన్న పెన్షన్ తెలంగాణ రాష్ట్రంలో 2016 పెంచి ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా కేసీఆర్ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మెహన్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజ నరసయ్య, సర్పం చులు సింధుజ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాడకొం డల్‌రెడ్డి కె.వెంకటేశ్వరరావు, సింగి రెడ్డి, ఎల్లవ్వ,గొల్లె కావేరి, ఐలయ్య యాదవ్, తంగెళ్ల స్వప్న ,కుమార్, కొండయ్య, విజేందర్‌రెడ్డి, దేవరనేని ప్రభావతి, సింగి ల్విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు కొత్తిరెడ్డి, ప్రేమలత, ఎంపీడీవో శ్రీనివాస మూర్తి,తహసీల్దార్ నాగరాజమ్మ, కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖాలీల్ పాటు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, పోచయ్య, బద్దం తిరుపతిరెడ్డి, వెంకటేస్,గొల్లె భూమేష్, నన్నేని సుధాకర్ వాళ్లతో పాలు పలువురు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు


జమ్మికుంట, ప్రభాత వార్త:




జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల గ్రంధాలయాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం సందర్శించారు. గ్రంథ పాలకురాలు లక్ష్మి అధ్యాపకులకు, విద్యార్థులకు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ.... పుస్తకాన్ని నేస్తంగా చేసుకుని చదివితే ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని వారన్నారు. డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు పిడి సుజాత మాట్లాడుతూ.... కళాశాలలో ఉన్నటువంటి గ్రంథాలయమే కాకుండా ఈ గ్రంథాలయాన్ని కూడా ఉపయోగించుకుని తల్లిదండ్రుల యొక్క ఆశలు నెరవేర్చాలని విద్యార్థులను కోరారు. డాక్టర్ బి. సువర్ణ మాట్లాడుతూ.... కందుకూరి వీరేశలింగం పంతులు చినిగిన చొక్కా అయిన తొడుక్కో గాని మంచి పుస్తకం కొనుక్కో అన్న విధంగా మంచి పుస్తకం ఎప్పుడు కూడా మంచే చేస్తుందని, తలవంచకు పుస్తకం చదివితే తలెత్తుకునేలా చేస్తుందని అన్నారు. తెలుగు అధ్యాపకులు ఆర్. ఈశ్వరయ్య మాట్లాడుతూ... చదువు మనిషికి మూడవ కన్ను అని కావున బాగా చదువుకుని విజ్ఞానవంతులై ఉత్తమ పౌరులుగా ఎదగాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వరిక్షేత్రాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలో వరి క్షేత్రాలను మండల వ్యవసాయ శాఖ అధికారి చిందం శ్రీకాంత్ బుధవారం సందర్శించి పరిశీలించారు. వరిలో సోకిన కాండ తొలుచు పరుగు ఆశించిన వరి పొలాలను ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కాండం తొలుచు పురుగు నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కాండం తొలుచు పరుగు నివారణకు మందులను పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఈవో శ్రీలేఖ, రైతులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లిలో కుక్కల స్వైర విహారం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. మంగళవారం రాత్రి ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పెట్టెం భవానీ అనే యువతిని పిచ్చి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. పిచ్చికుక్కల స్వైర విహారంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు పిచ్చికుక్కల బెడద నుంచి కాపాడాలని కోరుతున్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా కేసీఆర్ సేవా దళం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం గూడెం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలకు చిట్ల ముత్యాలు, తిప్పారపు సమ్మయ్య ఒంటరి నిరుపేద వృద్ధురాలు డబ్బెట కనుకమ్మల కుటుంబాల ఆర్థిక పరిస్థితిని గురించి స్థానిక నాయకులు కేసీఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ దృష్టికి తీసుకువచ్చి ఆయా కుటుంబాలకు సహాయం అందించాలని కోరగా వెంటనే స్పందించి ఆయా కుటుంబాలకు స్థానిక సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి, వార్డు మెంబర్లు కామని శ్రీనివాస్, చిట్ల శ్రీనివాస్‌ల ద్వారా అందజేశారు. పద్మశాలి ముద్దుబిడ్డ, పేద ప్రజల ఆశాజ్యోతి బొద్దుల లక్ష్మణ్ కోరిన వెంటనే స్పందించి ఈ సహాయం అందించినందుకు ఆయా కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవా దళం జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య, జిల్లాయూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, స్థానిక సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి, వార్డు మెంబర్లు కామని శ్రీనివాస్, చిట్ల శ్రీనివాస్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు ఆరెల్లి రవీందర్ గౌడ్, ఉప్పుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లి హెల్త్ సెంటర్‌కు పొంచున్న ప్రమాదం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్‌కు ప్రమాదం పొంచుంది. హెల్త్ సబ్ సెంటర్‌కు వెనుక వైపున పురాతన బావి ఉండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంది. పురాతన బావి హెల్త్ సెంటర్‌కు అతి సమీపంలో ఉండటం వల్ల ఎప్పుడు ఏం జరుగుతోందనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత 60 ఏళ్ల క్రితం ఉన్న ఈ పురాతన బావికి గోడలు పూర్తిగా కూలిపోయి భారీ వృక్షాలతో బావి పూర్తిగా బీటలు పారింది. దీంతో సబ్ సెంటర్‌కు కూలిపోయే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.




## వరద కాలువకు నిధులు కేటాయించాలని మంత్రి కేటీఆర్ కు వినతి పత్రం

-- కౌన్సిలర్ నరేష్ గౌడ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో మంగళవారం మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ బహిరంగ సభ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద కాలువ సమస్యను జమ్మికుంట మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ తిరుపతి నరేష్ గౌడ్ మంత్రి కేటిఆర్ కు వివరించి వెంటనే నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. వరద కాలువతో ఎన్నో ఏళ్ళుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యను శాశ్వతంగా తొలగించే విధంగా నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం చేయాలని మంత్రి కేటిఆర్‌ను కౌన్సిలర్ శ్రీపతి నరేష్ కోరారు.

## ఖమ్మంపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

- అధ్యక్షునిగా బగ్గని మొగిలి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా బగ్గని మొగిలి, ఉపాధ్యక్షునిగా సోమిశెట్టి శ్రీనివాస్, అనబోయిన భీమయ్య, ప్రధాన కార్యదర్శిగా అక్కపాక సమ్మయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సుందిళ్ల శంకర్, బిసి సెల్ అధ్యక్షునిగా సోమిశెట్టి నారాయణ ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వారిని పార్టీ కండువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, ఖమ్మంపల్లి ఉప సర్పంచ్ జన్నె శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అల్లం కుమారస్వామి, గడ్డం రాజేశం, గడ్డం గట్టయ్య, మాట్ల రవీందర్, అక్కపాక సతీష్, దుండ్ర మధూకర్, వేల్పుల రమేష్, అక్కపాక సమ్మయ్య, అక్కపాక స్వామి, దొమ్మటి రాజేందర్ తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఉత్తర్వుల మేరకు ఖమ్మంపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బుద్ధార్థి నరేష్‌ను సీతంపేటకు, సీతంపేటలో పని చేస్తున్న ఎ.శ్యాంప్రసాద్‌ను దరియాపూర్‌కు, దరియాపూర్‌లో పని చేస్తున్న డి.సరితను ఖమ్మంపల్లి పంచాయతీ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఈ మేరకు గురువారం వారు బాధ్యతలను స్వీకరించనున్నారు.

# సంస్థ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి : ఏఎల్‌పి జీయం వెంకటేశ్వర్లు

**- ఏఎల్‌పిలో 106,ఆర్జీ3లో 90శాతం బొగ్గు ఉత్పత్తి-ఆర్జీ3 జీయం టీవిరావు**



**రామగిరి,జనవరి01, ప్రభాతవార్త :** దేశంలోనే అతిపెద్ద సింగరేణి సంస్థ దీనిని అభివృద్ధిలో మనమందరం నిరంతరంగా భాగస్వామ్యమైతూ కలిసికట్టుగా రక్షణతో పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు జీయం కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వర రావులు బుధవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ జనవరి నెలలో సాధించిన బొగ్గు ఉత్పత్తి రామగిరి అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీయంలు వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా ముందుగా ఏఎల్‌పి జీయం కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏఎల్‌పికి 1.82లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 1.92లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 106శాతం రిక్డారు స్థాయిలో నమోదవౌడం ఆనందనీయమన్నారు. అదే విధే దేశలో అతిపెద్ద టేక్నాలజీ గని ఏఎల్‌పి అని దీనిలో ప్రతి నిత్యం రక్షణతో పనిచేస్తు సంస్థ నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకుంటూ సంస్థ అభివృద్దికి కృషి చేయాలన్నారు. అనంతరం ఆర్జీ3లో ఏరియాలో జనవరిలో సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలను జీయం తన్నీరు వెంకటేశ్వర రావు వివరించారు..జనవరి నెలలో ఓసిపి1కి నిర్ధేశించిన 3.40లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 3.47లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 102శాతం నమోధైదని, అలాగే ఓసిపి2కి నిర్ధేశించిన 3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 2.27లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 76శాతం నమోధై మొత్తం ఆర్జీ3 ఏరియా జనవరి నెలలో 6.40లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 5.75లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 90శాతం నమోధైందని పేర్కోన్నారు. అలాగే ఓబి తొలగింపులో భాగంగా కంపెనీ షవల్స్, ఓసిపి1,2 లోని ప్రైవేట్ కంపెనీల్లో మొత్తం 60లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 51.12లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 85శాతం నమోధైందన్నారు. అదే విధంగా ఈ నెలలో 8.16లక్షల టన్నుల బొగ్గు రోడ్డు మార్గాన రవాణా చేయడం జరిగిందని పేర్కోన్నారు. ఈసందర్భంగా జీయం మిగిలి ఆర్థిక సంవత్సరంలో మిగిలిన బొగ్గు ఉత్పత్తిని మనమనందరం కలసికట్టుగా ప్రమాదరహితంగా సాధించేదుంకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అదే విధంగా సెంటీనరీకాలనీలో నిర్మించిన పబ్లిక్ పార్క్‌ను పూర్తి చేయడం జరిగిందని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు ఏరియా ఇంజనీరు పి.ఎలీషా, సీతారామం, ఓసిపి2 ప్రాజెక్టు అధికారి మచ్చ్యగిరి నరేందర్, ఏఎల్‌పి ప్రాజెక్టు అధికారి కొలిపాక నాగేశ్వర్ రావు, ఏఎల్‌పి ప్రాజెక్టు ఇంజనీరు రఘురాం, ఆర్జీ3 సివిల్ విభాగం ఇంచార్జీ డిజీయం, పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, ఎస్ఈ పద్మరాజు, ఫైనాన్స్ ఏజియం శ్రీనివాసులు, ఐఈడి డిజియం చంద్రశేఖర్, సీనియర్ ఎస్టేట్ అధికారి ఐల్లయ్య, కోల శ్రీనివాస్ గౌడ్, డివైపిఎం కావురి మారుతి, జీయం కోఆర్డినేటర్ లక్ష్మణ్, తదితరులున్నారు.

# 24 గంటల విద్యుత్ ఇస్తామన్న ప్రభుత్వ మాటలు నీటిమూటలేనా..?

**- జిల్లా వ్యాప్తంగా కరెంట్ కోతలను ఎత్తివేయాలి**

**- రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించి ఆదుకోవాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్**



**చందుర్తి, ప్రభాతవార్త :** రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తామన్న ప్రభుత్వ మాటలు నీటిమూటలేనా అని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామని చెప్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 9 గంటలు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడం సరైన పద్దతి కాదన్నారు. వరినాట్లు ముగిసి వరి పొలం ఎదుగుతున్న సమయంలోనే కరెంటు కోతలు విధిస్తే ఎండలు ఎక్కువయ్యే కొద్ది పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. 9 గంటల కరెంటు కూడా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందన్నారు. ఏసిడి చార్జీల పేరా కరెంటు వినియోగదారులపై అదనపు భారాన్ని మోపడం ఎంతవరకు సమంజసం అన్నారు. సెస్ పరిధిలోని మండలాల పాలకవర్గం ఎసిడి ఛార్జీలను వసూలు చేయవద్దని ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని కోరారు. విద్యకు పెద్దపీట వేస్తామని చెప్పిన పాలకులు కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించడంలో విఫలమయ్యారన్నారు. మన ఊరు మన బడి ప్రోగ్రాం ద్వారా పాఠశాలకు కొదవ లేకుండా నిధులను ఇస్తామని చెప్పి గడిచిన తొమ్మిది ఏళ్ల కాలంలో ఒక్క బడిని కూడా నిర్మించకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించినటువంటి బడులకు రంగులు వేసిన వైనాన్ని చూస్తే ఈ ప్రభుత్వానికి ఉచిత విద్యను అందించడంపై ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థం అవుతుందన్నారు. టీచర్ల కొరతతో పిల్లలు స్కూలుకు పంపడానికి తల్లిదండ్రులు ఇష్టపడడం లేదన్నారు. వెంటనే డీఎస్సీ పెట్టి ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఓవైపు రైతులు అనేక రకాలుగా పంటల నష్టపోయి ప్రభుత్వం చేస్తానన్న రుణమాఫీ అందక రైతుబంధు కింద ఇచ్చినటువంటి డబ్బులను బ్యాంకు రుణాల కిందికి బ్యాంకు అధికారులు తీసుకుంటున్నారని దానివల్ల రైతులకు ఎలాంటి వెసులుబాటు లేక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించకపోగా ఎన్నికలప్పుడు ఇచ్చినటువంటి 3 వేల నిరుద్యోగ భృతి హామీని ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం అనేక రకాలుగా అప్పులు చేసి ఆయా గ్రామాల్లో పనిచేసినప్పటికీ వాటికి సంబంధించిన బిల్లులు రాక అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలగకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, సర్పంచ్ నేతికుంట జలపతి, ఎంపిటిసి మ్యాకల గణేష్ , సెస్ డైరెక్టర్ నాగం శ్రీనివాస్, ఉపసర్పంచ గంట మల్లేశం, అమరబండ సాయి తదితరులు ఉన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌లో మిగిలిన 6 కోట్ల రూపాయల సంగతేంటి ?

**- ప్రముఖులకు ఇచ్చిన డబ్బుల లెక్క తేల్చరా ?**

**- పేదల డబ్బులు పెద్దలు తింటే ఎవరూ పట్టించుకోరా ?**

**- జాబ్స్ మాఫియా అక్రమ వసూళ్లపై శ్వేత పత్రం విడుదల చేయాలి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారంలో జరిగిన ఉద్యోగాల భారీ కుంభకోణంపై వివరాలు తెలియజేస్తూ ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని పలువురు ప్రముఖులు డిమాండ్ చేస్తున్నారు. అమాయక నిరుద్యోగులను మోసం చేసి ఒక్కొక్కరి నుంచి లక్షల రూపాయల చొప్పున క ఓట్లాది రూపాయలు వసూలు చేసిన దళారులకు తగిన గుణపాఠం చెప్పాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు. బాధితుల సమస్య ఆత్మహత్యలు చేసుకునే దశకు చేరిన సందర్భంలో రామగుండం ఎమ్మెల్యే స్పందించి ఒక అఖిల పక్షం ఏర్పాటు చేశారు. ఆ అఖిల పక్షం కమిటీ సభ్యులు ప్రాథమికంగా అధ్యయనం చేశాక అక్టోబర్ 25వ తేదీ వరకు బాధితులకు వారి డబ్బులు వాపస్ చెల్లిస్తామని ఆగస్టు చివరి వారంలో ప్రకటించారు. ఇక అప్పటి నుంచి ఇప్పటి వరకు వివరాలు తేల్చకపోవడం గమనార్హం. ఒక బాధితుల నుంచి 12 కోట్ల రూపాయలకు పైగా 76 మంది దళారులు వసూలు చేసినట్లు ప్రకటించింది. అయితే ఈ లెక్కలను కూడా అఖిల పక్షం కమిటీ సభ్యులే ఒకరు తప్పు పట్టి ఈ వ్యవహారంలో 17 నుంచి 18 కోట్లకు పైగా చేతులు మారాయని ఒక ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు వ్యాఖ్యానించారు. ఈ డబ్బుల లెక్కల్లో ఎప్పుడూ ఏకాభిప్రాయం రావడం లేదని చెప్పవచ్చు. ఆ తరువాత బాధితులకు డబ్బులు వాపస్ చేయడంలో కూడా భిన్నాభియాప్రాయాలు వచ్చి ఆ తరువాత అఖిల పక్షం నుంచి అందరూ వైదొలిగారు. ముందుగా సిపిఐ వైదొలుగుతూ ఈ కమిటీ వల్ల బాధితులకు న్యాయం జరగదని, కాలయాపన జరుగుతుందని సిపిఐ ప్రకటించింది. ఆ తరువాత సిపిఎం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పారీ టకూడా వైదొలిగారు. అయితే వీరు ఇప్పటి వరకు ఏ విషయం ప్రకటించకపోవడాన్ని కొన్ని ఎంఎల్ గ్రూప్ రాజకీయ పార్టీలు తప్పు కూడా పట్టడం గమనార్హం. ఆ తరువాత బాధితులకు కేవలం 45శాతం డబ్బులు మాత్రమే వాపస్ చెల్లించాలని నిర్ణయించడాన్ని మాత్రం కాంగ్రెస్ పార్టీ సభ్యుడు గుమ్మడి కుమారస్వామి తప్పు పట్టి అది న్యాయం అని ప్రకటించడం పట్టణంలో సంచలనం సృష్టించింది. ఇదంతా 6 కోట్ల రూపాయలు మాత్రమే ప్రస్తుతం వాపస్ ఇస్తున్నామని, ఆ తరువాత మిగిలిన 6 కోట్ల రూపాయల లెక్కలు తేలుస్తామని ఆ సందర్భంలో చెప్పారు. అయితే ఈ 6 కోట్ల రూపాయల వివరాలు ఎవరెవరికి ఎంతెంత ఇచ్చామనే విషయం వెల్లడి చేస్తామని చెప్పారు. అఖిల పక్షం కమిటీ నాయకులు ఎవరెవరికి ఎంత ఇచ్చామో అన్ని వివరాలతోపాటు వెల్లడిస్తామని కమిటీ సభ్యులు తొలుత ఉత్సాహంతో చెప్పారు. అయితే అవన్నీ వివరాలు అనధికారికంగా తెలియజేశారు. అయితే అధికారికంగా త్వరలోనే తెలియజేస్తామని ఇప్పటికీ అంటున్నారు. మరి ఈ విషయంలో అఖిల పక్షం కమిటీ ఏర్పాటు చేసిన రామగుండం ఎమ్మెల్యే చొరవ తీసుకొని 6 కోట్ల రూపాయల లెక్కల వివరాలు తెలియజేయాల్సిన అవసరం ఉందని కూడా ప్రముఖులు, ప్రజలు భావిస్తున్నారు. నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన డబ్బులు ఒక్కొక్కరికి లక్షల చొప్పున ఎలా ఇచ్చారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ? బాధితులకు న్యాయం చేయాలనుకుంటే ఎవరెవరికి ఎంతెంత డబ్బులు ఇచ్చారు, అసలు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది అనే విషయాన్ని ఆ సబ్ కాంట్రాక్టర్ల ద్వారానే చెల్లించాలని కూడా పలువురు కోరుతున్నారు.

# మంథని సుమన్ హత్య కేసులో ఏడుగురి అరెస్ట్

**- వివరాలను వెల్లడించిన పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్**

**- హత్యకి వాడిన కత్తులు, ఆటో స్వాధీనం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ నెల 29న గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో జరిగిన రౌడీ షీటర్ మంథని సుమన్ హత్య కేసులో ఏడుగురు



నిందితులను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఈమేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. హత్య కేసులో నిందితులుగా గోదావరిఖనికి చెందిన దనాల చంద్రశేఖర్, హైదరాబాద్‌కు చెందిన వేముల నవీన్, యైటింక్లయిన్ కాలనీకి చెందిన మాడుగుల శ్రీను, మాడుగుల స్వరూప, గోదావరిఖనికి చెందిన గుంరేటి అజయ్ కుమార్, గుంరేటి శేషి, రామగుండంకు చెందిన బంగారి ఆనంద్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి మూడు కత్తు, టిఎస్ 02యుఎ 9730 నెంబర్ గల ఆటో, ఐదు సెల్‌ఫోన్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సుమన్ హత్య జరుగగా, అతని తల్లి కొమురమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో నిందితుల కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో చంద్రశేఖర్‌ను 5వ ఇంక్లయిన్ కాలనీలో పక్కా సమాచారంతో పట్టుకున్నట్లు తెలిపారు. అతని ఇచ్చిన సమాచారం ప్రకారం మిగతా ఆరుగురు నిందితులను కూడా పట్టుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గోదావరిఖని చౌరస్తాలో శివ సాయి వర్మ ఫాస్ట్ ఫుడ్ అండ్ బిర్యానీ సెంటర్ సుమన్ నిర్వహిస్తున్నాడని, 2018లో సుమన్ దనాల




శివ శంకర్ అనే వ్యక్తి హత్య కేసులో నేరస్తునిగా ఉన్నాడని తెలిపారు. దీంతో శివ శంకర్ అన్నయ్య దనాల చంద్రశేఖర్, మరో వ్యక్తి హోటల్‌కు వెళ్లి ఛాయ్ తాగి తిరిగి షాప్‌కు వస్తున్న సుమన్‌పై కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, ఈ క్రమంలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సుమన్ మృతి చెందినట్లు తెలిపారు. కాగా నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను డిసిపి అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు, ప్రసాద్ రావు తదితరులున్నారు.

# మంథని డివిజన్‌కు ఉపాధిహామి నిధులు రూ. 9.48కోట్లు మంజూరు

**- పంచాయితీరాజ్ శాఖ మంత్రికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కృతజ్ఞతలు**

**మంథని - ప్రభాతవార్త:** మంథని డివిజన్‌లోని వివిధ మండలాలకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాదిహామి పథకం కింద వివిధ అభివృద్ధి పనులకు గాను రూ. 9.48కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలిపారు. మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లోని వివిధ గ్రామాల్లో ప్రజలకు అవసరమయ్యే సిసి రోడ్లు, డ్రైనేజీ తదితర పనుల కోసం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం కింద నిధులు మంజూరు చేయాలని గత కొద్ది రోజుల క్రితం పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎరబెల్లి దయాకర్‌రావును కలిసి విజ్ఞప్తి చేయగా వాటిని మంత్రి మంజూరు చేయించారని ఆయన తెలిపారు. వీటిలో ముత్తారం మండలం మచ్చుపేట బగుల్లగుట్ట వరకు సిసి రోడ్డు కోసం మంత్రికి చాలాసార్లు విజ్ఞప్తి చేయగా ఇక్కడ రోడ్డు నిర్మాణానికి రూ. 2.50కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం కింద మంథని మండలానికి రూ. 4.55కోట్లు, ముత్తారం మండలానికి రూ.3.01కోట్లు, రామగిరి మండలానికి రూ. 99లక్షలు, కమాన్‌పూర్ మండలానికి రూ. 26లక్షలు, పాలకుర్తి మండలానికి రూ. 67లక్షలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. మంథని మండలానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం కింద నిధులు మంజూరుచేయించిన రాష్ట్ర పంచాయితీరాజ్ మంత్రి ఎరబెల్లి దయాకర్‌రావుకు జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# వేములవాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుందాం

**- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు**



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుందామని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి భీమేశ్వర గార్డెన్స్ వరకు, కోరుట్ల బస్టాండ్ నుండి మల్లారం చౌరస్తా వరకు పాదచారులకు సౌకర్యవంతం కొరకు 2 కోట్ల 35 లక్షలతో ఫుట్‌పాత్ నిర్మాణం కొరకు వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీలను అంచెలంచెలుగా నెరవేరుస్తున్నామని పట్టణానికి కొంత ఆలస్యం కావచ్చని ఎందుకంటే అభివృద్ధిలో ఎవరికీ నష్టం కలగకూడదనే ముఖ్య ఉద్దేశ్యంతో పనిచేస్తున్నామని అన్నారు. బద్దిపోచమ్మ దేవాలయం 2 గుంటల్లో ఉన్నది ఇప్పుడు ఒక ఎకరానికి 18 కోట్లు నష్టపరిహారం చెల్లించి 2 సంవత్సరాలు వారితో చర్చించి స్థల సేకరణ చేయడం జరిగిందని అలాగే రైల్వే లైన్ నిర్వాసితులకు ఎక్కడా లేని విధంగా ఇకనకడ నష్టపరిహారం ఇప్పించామని అన్నారు. టియుఎఫ్ఐడిసి నుండి 20 కోట్ల నిధులు మంజూరు కాగా 13 కోట్ల పనులు పూర్తయ్యాయని, మిగిలిన 7 కోట్ల పనులు కూడా పూర్తవుతాయని అన్నారు. ఈ వారంలోనే మంత్రి కేటిఆర్ వేములవాడకు రాబోతున్నారని నియోజకవర్గంలోని 3 వేల మంది ఇంటర్మీడియెట్ విద్యార్థినీ విద్యార్థులకు 40 వేల రూపాయల విలువైన టాబ్లెట్ (మినీ కంప్యూటర్)లను పంపిణీ చేయబోతున్నామని అన్నారు. అలాగే సినారె భవన్ నిర్మాణానికి 10 కోట్లు, స్టేడియం పూర్తి చేయడానికి మరో 5 కోట్లు, గుడి చెరువు సుందరీకరణ కొరకు 10 కోట్లు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. వేములవాడ పట్టణానికి చెందిన నిరుపేదలకు 800ల డబుల్ బెడ్‌రూం ఇండ్లు యుద్ధ ప్రాతిపదికన నిర్మించి వారికి అందించబోతున్నామని మన మున్సిపల్ పాలకవర్గం చాలా మంచిగా పనిచేస్తున్నారని 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌కు, పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, వైస్ చైర్మన్ మధు రాజేందర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సెస్ డైరెక్టర్ నామాల ఉమ లక్ష్మిరాజం, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు వద్దంటే.... బిజేపిని భూస్థాపితం చేస్తాం





**- నల్లా చట్టాలు తెచ్చింది సరిపోలేదా - రైతులను దళితులనంటే ఊరుకునేది లేదు**
**- రైతుబందును ప్రపంచమే గుర్తించింది - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఒక ప్రక్క రైతులు దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తూ ప్రపంచమే ఆశ్చర్యపోయే విధంగా పరిపాలన దక్షతను అందిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ నిరుపేదల అభ్యున్నతికి పాటుపడుతుంటే మరో పక్క దేశాన్ని పరిపాలించడం చేతకాక బిజేపి నేతలు కెసిఆర్ పాలనను చూసి ఓర్వలేక సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతూ ప్రజా వ్యవస్థలో దిగజారిపోతుండడం విచారకరమని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ బిజేపి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తాను మర్చిపోయి మాట్లాడడం విచారకరమన్నారు. పార్టీ సమావేశం కు వచ్చి మీ పార్టీ గురించి మాట్లాడుకోవాలి తప్ప రైతులను అంటే తాము ఊరుకునేది లేదని డబ్బులు ఉన్నవారికి రైతుబందు ఇస్తున్నామని అంటున్న ఈటేల రైతులందరూ డబ్బులున్నవారేనా రైతులకు రైతుబందు ఇవ్వకూడదా? అంటే రాష్ట్రంలో రైతుబందు బందు చేయాలా సమాధానం రైతులకు బిజేపి నేతలు చెప్పాలన్నారు. తెలంగాణ రాకముందు రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉండేవి దీనిని గమనించినకెసిఆర్ రైతుల సంక్షేమం కోసం పంట పెట్టుబడి సహాయంగా రైతుబందు తీసుకువచ్చి రైతు ఆత్మహత్యలను తగ్గిస్తుంటే నేడు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజేపి ప్రతినిధులు సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతుండడం తెలంగాణ సమాజం చూస్తుందని అన్నారు. రైతుబందు రైతుబీమా కళ్యాణ లక్ష్మి లాంటి పథకాలను ప్రపంచ దేశాలే గుర్తించి ఐక్యరాజ్యసమితిలో చర్చకు తీసుకువస్తుంటే మరో ప్రక్క దేశంలో పరిపాలించడం చేతకాని బిజేప ప్రతినిధులు దిక్కుమాలిన విమర్శలు చేయడం విచారకమని అన్నారు. నేతలు ఇకముందు ఇలాగేవ్యవహరిస్తే తెలంగాణ ప్రజలు బిజేపికి ఘోరి కట్టడం ఖాయమన్నారు. రైతులకు దళితులకు నిరుపేదలకు తెలంగాణ ప్రజలకు బిజేపి పార్టీ ఏమి చెసిందో చెప్పాలని అప్పుడే కెసిఆర్ గురించి మాట్లాడాలని లేని పక్షంలో తెలంగాణలో ప్రజలు బిజేపికి గోరి కట్టడం ఖాయమన్నారు. కేంద్రంలో బిజేపి రైతుబందు లాంటి కళ్యాణలక్ష్మి లాంటి దళితబందు లాంటి పథకాలు తీసుకువచ్చారా మీకు నిజంగా ధైర్యం ఉంటే కెసిఆర్ తీసుకువచ్చిన పథకాలను తీసుకురవాలని సవాల్ విసరారు. గుజరాత్ కులంగా మారనవా ఈటెల ఖబడ్దార్ కెసిఆర్ గురించి మాట్లాడడం ఇకనైనా మానుకో నీవు కన్నీళ్లు పెడితే క్కడ నిన్ను గెలిపించారు. తప్ప బిజేపి మీద నీవు గెలువలేదు. గుర్తుంచుకో మళ్లీ నీవు గెలిచేది లేదు. వెన్నుపోటు పొడిచిన నీకు రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని విమర్శించారు.

# ఎస్‌జిటిలకు బహుళ పదోన్నతుల ఎంపిక అవకాశం కల్పించాలి

**- జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌కు వినతి పత్రం సమర్పించిన ఎస్‌టియు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎస్జీటీ ఉపాధ్యాయులకు మల్టిపుల్ ప్రమోషన్స్‌లో ఎంపిక అవకాశాన్ని కల్పించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్,మచ్చ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు.వారు మాట్లాడుతూ రెండు సబ్జెక్టులలో బీఈడి పూర్తి చేసుకున్న ఎస్జీటీ ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ రెండు సబ్జెక్టులలో ప్రమోషన్ పొందడానికి అర్హుడుగా ఉంటాడు.అలాగే ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ప్రమోషన్‌కు కూడా అర్హుడుగా ఉంటాడు.కాగా ప్రభుత్వం కేవలం ఒక ప్రమోషన్‌కు మాత్రమే ఆప్షన్ ఇచ్చేలా అండర్ టేకింగ్ ఇవ్వాలని ఆదేశించడం న్యాయం కాదన్నారు.మూడు పదోన్నతులలో ఆప్షన్ అవకాశం ఇస్తూ మాన్యువల్‌గా పదోన్నతుల ప్రక్రియ పూర్తిచేసి ఏ ఒక్క ఎస్‌జిటి టీచర్‌కి నష్టం జరగకుండా తగు న్యాయం చేయాలని జెడ్పి చైర్‌పర్సన్ కోరారు.అలాగే పండిత,పిఇటీ అప్‌గ్రేడ్ సమస్య వెంటనే పరిష్కరించి వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు.



# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**

మానకొండూర్, ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యమని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం మానకొండూర్ మండలంలోని చెంజర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాకముందు ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా అధ్వానంలో ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సర్కారు బడులను సరికొత్త రూపులో తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు-మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులతో పాటు విద్యార్థులకుపూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే మన ఊరు-మనబడి కార్యక్రమ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రూ.7289.54 కోట్లతో దశలవారీగా 12రకాల మౌళిక వసతులు కల్పన చేయడం జరిగిందన్నారు. మానకొండూర్ నియోజకర్గంలో రూ.10కోట్ల 73లక్షలతో నిధులతో భవనాల నిర్మాణాలకు మరమ్మత్తులు, రంగులు వేయడంతో పాటు కిచెన్ షెడ్స్, అదనపు తరగతి గదులు, ప్రహారీ గోడలు, మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని తెలిపారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం, కోడిగుడ్లు అందుతున్నాయా లేదా అని విద్యార్థులను ఎమ్మెల్యే అడగగా కోడిగుడ్లు అందడం లేదని విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజానాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య లేక పాఠశాల మూతపడే సమయంలో గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఆంజనేయులు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఎంతగానో కృషి చేసిన ఉపాధ్యాయుడు ఆంజనేయులును ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్ బోల్ల వేణుగోపాల్, ఎంపీటీసీ గడ్డి రేణుకగణేష్, ఉపసర్పంచ్ తాళ్ల కుమార్, ఎండి గౌస్‌పాషా, పడాల శంకరయ్యగౌడ్, రాకేష్, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.

# పుట్టినరోజున అడవిలో పండ్ల మొక్కలు నాటిన బ్లేసి

చందుర్తి, ప్రభాతవార్త :
పుట్టిన రోజుని పురస్కరించుకొని చిన్నారి మొక్కలు నాటారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన బ్లేస్సీ 10 సంవవత్సరాలు తండ్రి ప్రకృతి ప్రకాష్‌ను ఆదర్శంగా తీసుకొని బ్లేస్సీ తన చిన్న వయస్సు నుండే మొక్కలపై ప్రేమను పెంచుకొని తన ఐదు సంవత్సరాల వయస్సు నుండి చెట్ల కింద రాలిపడిన టువంటి విత్తనాలను ఏరుతూ తన తండ్రి ప్రకాష్‌కు ఇస్తూ ఉండేది. గత సంవత్సరం 2022లో ఏకంగా చెట్ల కింద రాలిపడిన 65వేల విత్తనాలను సేకరించి మట్టితో సీట్ బాల్స్‌ను తయారుచేసి తన పుట్టినరోజున తన తండ్రి ప్రకృతి ప్రకాష్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా అడవుల్లో డ్రోన్ సహాయంతో వెదజల్లింది. ప్రకృతి ముందు తరాల బంగారు భవిష్యత్తు కోసం ఆమె ఏరుతున్న ప్రతి విత్తు భావితరాలకు భవిష్యత్తుగా గుర్తించిన, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు పార్లమెంట్ సభ్యులైన జోగినిపల్లి సంతోష్ కుమార్, మంత్రి కేటిఆర్, ట్విట్టర్ వేదికగా అభినందించి, హైదరాబాదు పిలిపించుకుని శాలువాతో సత్కరించారు. గత సంవత్సరం 2023లో బ్లేస్సీ పుట్టినరోజున బ్లేస్సీని హైదరాబాద్ జూబ్లిహిల్స్ జిహెచఎంసి పార్కులో, ఎంపీ



సంతోష్‌కుమార్‌తో కలిసి మొక్కలు నాటింది. తాను తయారుచేసిన విత్తన బంతులను మంత్రి కేటిఆర్, సంతోష్ కుమార్‌లకు బహూకరించింది. బుధవారం తన పుట్టినరోజు కావడంతో పదో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చందుర్తి మండలం లింగంపేట అడవిలో మొక్కలు నాటి, కొన్ని మొక్కలను పోలీసు అమరవీరుల స్తూపం వద్ద, లింగంపేట అటవీ చివరలో ఉన్న గండి వెంకటేశ్వర టెంపుల్ ముందు మొక్కలు నాటింది. బ్లేస్సీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి పుట్టినరోజున వృధాగా డబ్బులు ఖర్చు చేయకుండా కేకులు కట్ చేయకుండా మొక్కలు నాటినట్లయితే భావితరాలకు బంగారు భవిష్యత్తుని ఇవ్వవచ్చని ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కోరి, అడవిలో తన తండ్రి ప్రకృతి ప్రకాష్ సహకారంతో మొక్కలు నాటి పుట్టినరోజు వేడుకలను జరుపుకుంది. ఈ కార్యక్రమంలో తన తండ్రి ప్రకృతి ప్రకాష్, ఆవునూరి రాజు జాన్సన్, తర్రె వంశి పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త :
ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ తల్లి సిద్దోగం కార్యక్రమంలో భాగంగా రేణుక ఎల్లమ్మ తల్లిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ బుధవారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు. ఆది శ్రీనివాస్ వెంట జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు ముస్కు మల్లారెడ్డి, గంట మల్లేశం, నిత్యానందరావు, ఏనుగుల లచ్చిరెడ్డి, కటకం మల్లేశం, గౌడ సంఘం అధ్యక్షుడు కొండ లక్ష్మణ్‌గౌడ్, పల్లి రవి, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మార్కెట్



కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సర్పంచులు దుమ్ము అంజయ్య, లక్ష్మీనారాయణ అమ్మవారిని

# మన ఊరు మన బడిలో..

ముస్తాబాద్, ప్రభాతవార్త :
మండలంలోని మోహినికుంట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నూతన హంగులతో తీర్చిదిద్దిన పాఠశాల భవనాన్ని



ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరు కాగా సర్పంచ్ కల్వకుంట్ల వనజ రిబ్బనన కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి విఠల్ నాయక్, ఎంపిడివో రమాదేవి, ఎస్ఎంసి చైర్మన్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ర్రాష్ట స్థాయి పవిత్ర పర్యటక క్షేత్రంగా పర్వతగిరి శివాలయం

**-ఆయల అభివృద్ధికి సహకరించి, ప్రత్యేకంగా అభినందించిన సీఎం -కేసిఆర్‌కు సదా రుణపడి ఉంటాం -ఆలయ పున: ప్రతిష్టాపనను విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు -మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
కాకతీయుల కాలంలో నిర్మించి, 800 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న అద్భుత కళా విశిష్టత కలిగిన వరంగల్, పర్వతగిరి(మంత్రి స్వగ్రామం) లోని పర్వతాల శివాలయం పున: ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగిన నేపథ్యంలో దీనిని రాష్ట్ర స్థాయి పవిత్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభిశృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. తెలంగాణ చరిత్రను, కళలను, విశిష్టతను భావితరాలకు అందజేస్తూ, మన వారసత్వ సంపదను పరిరక్షించేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచన మేరకు పర్వతగిరి శివాలయాన్ని ఇంకా గొప్పగా అభివృద్ధి చేసేందుకు వేగంగా పనులు నిర్వహించనున్నట్లు చెప్పారు. జనవరి 26, 27, 28 తేదిల్లో నిర్వహించిన పర్వతాల శివాలయాన్ని పున:ప్రతిష్ట పవిత్ర కార్యం విజయవంతం కావడం పట్ల ఇందుకు సహకరించిన వారందరికి



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేరు పేరునా నేడు నిర్వహించి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పిలిచిన వెంటనే వచ్చిన అతిథులు, ముఖ్యులు, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. సమిష్టి కృషితో భక్తి శ్రద్ధలతో చేసిన ఈ పున: ప్రతిష్ట కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేకంగా అభినందించారని, ఇందుకు వారికి సదా రుణపడి ఉంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించి, ఆశీర్వదించిన సీఎంకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రానున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహిమాన్విత పర్వతాల శివాలయంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేయాలని కన్నుల పండువగా శివరాత్రి మహోత్సవం జరపాలని, భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ఆలయ ధర్మకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిదులు, నాయకులు ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆలయ ధర్మకర్త కల్లెడ రామోహన్మన్‌రావు, ఆలయ బాధ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

**-ఎమ్మెల్యే చెన్నమనేని**



చందుర్తి, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మాణమైన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్కారు బడుల్లో చదివే నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం 'ప్రత్యేకంగా' మన ఊరు మన బడి' కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా కేటాయించిన నిధులతో పాఠశాలను సరికొత్తగా, సకల వసతులను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. విద్యకు వెచ్చించే నిధులు ఖర్చులా భావించవద్దని, భవిష్యత్తు తరాల అభ్యున్నతికి చేసే పెట్టుబడిలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజా భాగస్వామ్యం కూడా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య, జడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, ప్రధానోపాధ్యాయులు ఎడ్ల కిషన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, తహసీల్దార్ మాజీద్, ఎంపిడివో రవీందర్, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచి మ్యాకల పర్శరాములు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాల కోసమే బడ్జెట్

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త :



ఎన్నికలు జరగబోతున్న నాలుగు రాష్ట్రాల కోసమే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రాయితీలను తగ్గించారని ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమన్నారు. సిసిఐకి నిధులు తగ్గించడం వల్ల పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో ఒక్క సాగునీటి ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదన్నారు. నేతన్నలకు (చేనేత రంగానికి) జిఎస్టి రాయితీ లేదని ఎలాంటి ప్రోత్సాహం కూడా లేదన్నారు. ఉపాధిహామీ పథకానికి సుమారు 29 వేల కోత విదించారని, దీనివల్ల ఉపాధది హామీ కూలీలకు తీవ్ర నష్టం కలిగించే విదంగా ఉందన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి కూడా ఈ బడ్జెట్ నిధులు ఇవ్వలేదని ఆరోపించారు.

## ముందస్తు అరెస్టులను ఖండించిన నాయకులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :
గంభీరవుపేట మండలంలో కేటిఆర్ పర్యటన సందర్భంగా ముస్తాబాద్ మండలంలోని ప్రతిపక్ష పార్టీల నాయకులను, ప్రజా సంఘ నాయకులను అరెసు ట చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కేటిఆర్ ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడకుండా పర్యటించలేరా అని ప్రశ్నించారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి, పలువురు బిజెపి నాయకులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేశ్‌లు ఉన్నారు.

# దళితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ



### -జలపతిని సన్మానించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

దళితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉందని, వారి సంక్షేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు నివాసంలో బుధవారం ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు పార్నంది జలపతి, దళిత సంఘ నాయకులు జివిఆర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండలం అధ్యక్షునిగా నియమితులైన పార్నంది జలపతిని జివిఆర్ సన్మానం చేపట్టి అభినందించారు. జివిఆర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ జాతి కొరకు, సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వంతడుపుల సంపత్, సీనియర్ నాయకులు సంగుపట్ల మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి కొయాడ మురళి, ఉపసర్పంచ్ కిన్నెర సతీష్, నియోజకవర్గ అధ్యక్షుడు గంగిపెల్లి సంపత్, మండల బాధ్యులు బోర్ర రవి, దుర్గం అశోక్, ఖమ్మం కృష్ణ, తుర్పటి అజయ్, దుర్గం రాజమల్లయ్య, తాళ్లపల్లి నందకిషోర్, రోడ్డ రమేష్, అలవాల సంపత్, కిన్నెర అంజి, గాజ సాగర్, ఎలుకపెల్లి లక్ష్మణ్, తాటిపల్లి సంపత్, కండె అజయ్, ఆసంపెల్లి అశోక్చ గోదరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎసిడి ఛార్జీలకు వ్యతిరేకంగా బిజెపి ధర్నా

పాలకుర్తి, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం, విద్యుత్ శాఖ కరెంట్ బిల్లుల్లో ఎసిడి ఛార్జీలను విధించడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి కన్నాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ వద్ద బుధవారం చేపట్టారు. ప్రభుత్వం కరెంట్ బిల్లులతో సామాన్యుని నడివిరుస్తుందని ధర్నాకు నాయకత్వం వహించిన బిజెపి సీనియర్ నాయకులు తొగిరి తిరుపతి అన్నారు. వెంటనే విద్యుత్ బిల్లుల్లో ఎసిడి ఛార్జీలను రద్దు చేయాలని, లేకపోతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. మంథని బిజెపి నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ముఖ్య అతిథిగా కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, సామాన్యులు తెలంగాణలో బతికే పరిస్థితి లేదని అన్నారు. తొగరి తిరుపతి నాయకత్వంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని సునీల్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కంకటి శ్రీనివాస్, పీసర్ల లక్ష్మణ్ రావు, గండికోట బొబ్బిలి రాజ్, బుర్ర సది గౌడ్, మల్క సురేందర్, మాచర్ల సంతోష్, వంగాల సంతోష్ రెడ్డి, చిందం శ్రావణ్, ఉష్కమల్ల విష్ణు తదితరులున్నారు. అనంతరం నాయకులు పాలకుర్తి ఏఈ వంశీకి వినతి పత్రాన్ని అందజేశారు.

## ఘనంగా గుండేటి సదయ్య 8వ వర్ధంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన దివంగత వ్యాపారి గుండేటి సదయ్య యాదవ్ 8వ వర్ధంతి వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సదయ్య సమాధి వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సదయ్య, ప్రముఖ వ్యాపారిగా మాకు ఎన్నో సేవలు అందించారని, ఆయన లేని లోటు బాధకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, యాదవ సంఘం జిల్లాఉపాధ్యక్షులు బిక్షపతి, కొండాల్ రెడ్డి, జంగం కొమురయ్య, గుండేటి మల్లయ్య, ముత్యాలు, కాసు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 3న డీఈడీ అభ్యర్థుల సర్టిఫికట్ల పరిశీలన

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

డిసెట్ (డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ) -2022 మూడో విడత ప్రవేశాలకు కన్వీనర్ ప్రకటన ఇచ్చారు. ఈమేరకు మొదటి, రెండవ విడతల్లో ధ్రువీకరణ పత్రాలు పరిశీలన చేయించుకోని వారికి ఈనెల 3న అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. డిసెట్ 2022 లో క్వాలీఫై అయిన అభ్యర్థులు ఎల్ఎండీ కాలనీలోని కరీంనగర్ ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్కు) ఉదయం 10 గంటలకు రావాలని ప్రిన్సిపాల్ మొండయ్య తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు సర్టిఫికేట్ల పరిశీలన ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఒరిజనల్ సర్టిఫికేట్లుతో పాటు జిరాక్స్ సెట్స్ వెంట తీసుకుని రావాలని పేర్కొన్నారు. సర్టిఫికేట్ల పరిశీలన తర్వాత ఈనెల 6 నుంచి 9వ తేది వరకు వెబ్ ఆప్షన్స్కు అవకాశం ఉటుందని వివరించారు. మొదటి రెండు విడతల్లో సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకుని ఆప్షన్ ఇవ్వని వారు కూడా ఆప్షన్ ఇవ్వడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. వివరాలకు డిసెట్ వెబ్సైట్ను సందర్శించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని రామకృష్ణకాలనీ పంచాయతీ పరిధిలోని సుభాష్నగర్ వద్ద డిసిసిబి బ్యాంక్ ఎదుట బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫార్మసీ బ్యాంక్ ఎదుట దుర్మరణం చెందాడు. ఎల్ఎండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... స్థానిక ఓ ఫార్మసీ రెండో సంవత్సరం చదువుతున్న పోరిక సాయిబాబా (19) సాయంత్రం కళాశాల అనంతరం బయటకు వెళ్ళి స్థానికంగా తన స్నేహితుల వద్దకువెళ్ళాడు. అతను తన బుల్లెట్ పై తిరిగి స్థానికంగా తన స్నేహితుల వద్దకు వెళ్లాడు. అతను తన బుల్లెట్పై తిరిగి కరీంనగర్కు వెళ్తు ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి కింద పడిపోయాడు. ఎదురుగా వస్తున్న లారీ డ్రైవర్ అతీవేగంగా అజాగ్రత్తగా నడిపి సాయిబాబాను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సాయిబాబా తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్ రెడ్డి పోలీసు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన సాయిబాబాను కరీంనగర్లోని ప్రైవేటు ఆసుపత్రికి అంబులెన్స్లో తరలించారు. చికిత్స పొందుతూ సాయిబాబా మృతి చెందాడు. అతని తండ్రి గురుమిల్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వంలోనే ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ

వీణవంక, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వంలోనే ప్రభుత్వ పాఠశాలలకు అనేక వసతులతో మహర్ధశ జరిగిందని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని బేతిగల్, కొండపాక గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా సమకూరిన నిధుల ద్వారా పాఠశాలల్లో మరమ్మత్తులతో పాటు మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, ఎంపిడివో శ్రీనివాస్, విద్యాధికారి శ్రీనివాస్, సర్పంచులు మోరే సారయ్య, ఆవాల అరుంధతి, ఉప సర్పంచ్లు చొప్పరి తిరుపతి, రాజ్కుమార్, కాంట్రాక్టర్ మాధవ రావుతో తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన టీబీజీకెఎస్ నాయకులు


రామగిరి, ఫిబ్రవరి01, ప్రభాతవార్త



సింగరేణి సంస్థలో ఫైనాన్స్ డైరెక్టర్గా బాధ్యతలను నిర్వహిస్తున్న నేనావత్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్) అదనంగా డైరెక్టర్ పా, గా బాధ్యతలను బుధవారం స్వీకరించారు ఈసందర్భంగా ఆర్జీ3 ఏరియాలోని టీబీజీకెఎస్ మాజీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య శుభాకాంక్షలను తెలిపారు. వివరాల్లోకి రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా టీబీజీకెఎస్ మాజీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సెంటల్కమీటి కార్యదర్శి పింగిలి సంపత్రెడ్డిలు కొత్తగూడెం కార్యయలంలో ఫైనాన్స్ డైరెక్టర్గా నేనావత్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్) కలిసారు. ఈసందర్బంగా పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా నూతన డైరెక్టర్లుగా బాధ్యతలను స్వీకరించిన ఏన్వికె శ్రీనివాస్ను డైరెక్టర్ ఓపి, అదే విధంగా గోపవరం వెంకటేశ్వర రెడ్డి (జీవిఆర్) డైరెక్టర్ పిపిలను వేర్వురుగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా వారు సంస్థ అభివృద్ధిలో మరింత వారు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో తదితరులున్నారు.

## బాలరాజు చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డా బీఎస్పీ నేతలు

రామగిరి,ఫిబ్రవరి01, ప్రభాతవార్త ప్రభాతవార్త



బహుజనుల ఆశాజ్యోతి మాయవతిపై అలాగే బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్లపై బాలరాజు చేసిన వ్యాఖ్యలపై బుధవారం రామగిరి మండల బీఎస్పీ నేతలు మండిపడ్డారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంకు చెందిన మంథని నియోకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈప్రకటనలో బహుజనుల ఆశాజ్యోతి మాయావతిపై, అలాగే బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్లపై ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేసిన వ్యాఖ్యలు ఆర్థరహితమని అన్నారు. ఇలాంటి కాలం గడుపుకునే ఆర్ధరహిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితుపలికారు. మాయవతి చేసిన అనేక అభివృద్ధిని అన్నివర్గాల్లోని పేదలకు భూముల పంపిణీ, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, అదే విధంగా ఆర్ఎస్ ప్రవీణన విద్యా విధానంలో చేసిన అనేక మార్పులు, అన్నిరంగాల్లో విద్యార్థులు చేరుకున్న లక్ష్యాలను వారు చేసిన కృషిని గుర్తించి వారిని ప్రోత్సాహించాల్సింది పోయి రాజకీయకోణంలో వారిపై ఆరోపణలు చేయడం మానుకోవాలి ప్రకటనలో హితుపలికారు.

## కేటిఆర్ ఈటలపై చేసిన వ్యాఖ్యలను ఖండించిన అసెంబ్లీ కన్వీనర్

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కె. తారక రామారావు మంగళవారం జమ్మికుంట పట్టణంలో జరిగిన బిఆర్ఎస్ బహిరంగ సభలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై చేసిన వ్యాఖ్యలను బుధవారం అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి ఖండించారు. ఈటల రాజేందర్ను సిఎం కేసీఆర్ 2004 నుండి 2021 వరకు తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా ఉపయోగించుకుని నేడు అవసరం తీరిన తర్వాత లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు తగిన తీర్పు ఇస్తారని వివరించారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముస్తాబయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. బుధవారం ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తేలే గూడ గ్రామంలో 32 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం మొదటి విడతలో భాగంగా ఎంపికైన పాఠశాలల్లో భాగంగా జిల్లాలో పనులు పూర్త యిన పాఠశాలను ప్రారం భించినట్లు తెలి పారు. పాఠశాలల్లో బెం చీలు, వంటశాల, భోజన శాల, ప్రహ రిగోడ, అద నపు గదులు, త్రాగు నీరు, విద్యుత్, ఇతర అన్ని వసతులు కల్పించ డం



జరిగిందని తెలిపా రు. రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధి కోసం సమూల మార్పులలో భాగంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించ డం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల శ్రేయస్సు దిశగా ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ, జడ్పీటిసి నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్-09 విజయవంతం

**-ఆపరేషన్ స్మైల్ 2023 ద్వారా జిల్లా వ్యాప్తంగా 43 బాలబాలికలకు రక్షణ**

**ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా



బాలలకు హక్కులను కల్పించడానికి ఆపరేషన్ స్మైల్-09 బృందం జనవరి 1 నుండి 31 వరకు చేసిన రెస్క్యూ ఆపరేషన్ కృషి ఫలించిందని జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు బుధవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వ హించిన సమావేశంలో పేర్కొ న్నారు. జిల్లాలో రెండు డివిజన్‌లలో కలిసి మొత్తం 43 మంది బాలబాలికలను గుర్తించినట్లు తెలిపారు. ఆసిఫాబాద్ డివిజన్‌లో 21 మంది, కాగజ్‌నగర్ డివిజన్‌లో 22 మంది బాలబాలికలు. ఇందులో మొత్తంగా 42 మంది బాలురు కాగ, ఒక బాలిక ఉన్నారు. ఈ ఆపరే షన్‌లో పోలీసుశాఖ, విద్యా శాఖ, రెవె న్యూ, కార్మికశాఖ బాలల రక్షణ విభాగం అధి కారులు భాగ మయ్యారని పేర్కొన్నారు. ఈ అధి కారుల అందరి సమన్వయంతో జిల్లాలో ఉన్న కార్మికులను గుర్తించి వాళ్లని బడిలో చేర్పించేందుకు అందరూ కృషిచేశారని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్న వారిపై కేసులు నమో దు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 18 ఏళ్లలోపు ఉన్న బాలలను పనిలో పెట్టుకున్న యజమానులకు జరిమానాలు విధించారు. తల్లిదండ్రులకు పోలీసుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. వీటితో పాటు ఆయా ప్రాంతాల్లోని చిన్నారుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి మళ్లీ పిల్లల్ని పనిలో పెట్టుకుంటే తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. ఎవరైనా బాల కార్మికులను గుర్తించిన వారు డయల్ 100 లేదా 1098కు ఫోన్ చేసి సమచారం అందించాలని కోరారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి కాగజ్‌నగర్ డివిజన్‌లో ఇంచార్జిగా వ్యవహరించిన ఎస్ఐ రామ న్ కుమార్, కాగజ్‌నగర్ డివిజన్‌లో ఇంచార్జిగా వ్యవహరించిన ఎస్ఐ అబ్దుల్ సత్తార్‌లను, ఆపరేషన్ స్మైల్ 09 బృందాన్ని అదనపు ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మహేష్, టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ సుధాకర్, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సావిత్రి, జిల్లా జెండర్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, జిల్లా లీగల్ సర్వీస్ మెంబర్ సూర్యకళ, షీటీం ఇంచార్జి ఎస్ఐ రాజేశ్వర్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఉచిత విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-మన ఊరు మన బడిలో 7లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం**

**-ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్**

**చిగురుమామిడి, (ప్రభాతవార్త)**





తెలంగాణ రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి ఉచిత విద్యను అన్ని రకాల సౌకర్యాలతో నిరంతరం అందించాలనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం రోజున చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 7లక్షల రూపాయల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇందులో భాగంగా వంట షెడ్, మూత్రశాల, మరుగుదొడ్లు, ప్రహరీగోడ, తరగతి గదుల మరమ్మత్తు పనులతో బాటు రంగులు వేయడం, ఫర్నీచర్ వంటి పూర్తి అయిన పనులను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పా టు చేసిన సమా వేశంలో ఎమ్మె ల్యే మా ట్లా డుతూ ఒక ప్పటి తెలం గాణ రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలలు, అందులోని సౌక ర్యాలు, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు కల్పి స్తున్న సౌకర్యాలను చూస్తే విద్యకు ఎంత ప్రాధాన్యతో ఇస్తుందో ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి చదువు లేకుండా, చదువు కోకుండా మిగిలి పోవద్దని ప్రభుత్వం కల్పించే అన్ని వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తరగతి గదులు, క్వాలిఫైడ్ టీచర్స్, త్రాగునీరు, ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే లభ్యం అవుతున్నాయని అందుకే ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని విద్యార్థులను, తల్లిదండ్రులను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ఎంపీడీఓ ఎం నర్సయ్య, విద్యాధికారి కె శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటీసీ మొదబోయిన తిరుపతి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజిత, ప్రధా నోపాధ్యాయులు బి సత్యనారాయణ, రవీందం రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ గైని చంద్రమౌళి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, వార్డు సభ్యులు వంతడ్పుల దిలీప్, శంకర్, సంజీవ్, ఏఈ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# ఆటో కింద పడి బాలుడి మృతి

**దహెగాం,(ప్రభాతవార్త) :**



దహెగాం మండలంలోని బిబ్రా గ్రామానికి చెందిన దుర్గం చోటు (18నెలలు) ప్రమాదవశాత్తు ఆటోకింద పడి మృతిచెందినట్లు ఎస్ఐ సనత్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కాగజ్‌నగర్ మండలంలోని జగన్నాథ్‌పూర్‌కు చెందిన షేక్ సాజిద్ అనే వ్యక్తి ఆటోలో ఖరబూజా కాయలు అమ్ముదానికి బీబ్రాకు రాగా గ్రామానికి చెందిన దుర్గం శాంతబాయి ఖరభుజా కాయలు కొని ఇంటికి వెళ్ల మనవడిని ఎత్తుకుని డబ్బులు తీసుకొని వచ్చి సాజీద్‌కు ఇవ్వడానికి మనవడిని కిందికి దించింది. సాజీద్ డబ్బులు తీసుకోవడానికి ఆటోను పక్కకు ఆపే క్రమంలో ముందుకు నడిపాడు. అప్పటికే ఆటో కిందకు పోయిన చోటును సాజీద్ గమనించకపోవడంతో ఆటోపై నుండి వెళ్లడంతో చోటుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. ఈ మేరకు బాలుడి నానమ్మ దుర్గం శాంతిబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# క్రీడలను ఘనంగా నిర్వహించాలి


**ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :**



జిల్లా కేంద్రంలో క్రీడలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ మల్లికార్జున్ అధికారులను సూచించారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 6 నుండి 8 వరకు నిర్వహించే క్రీడలను పకడ్బందీగా నిర్వహించాలని పాఠశాల ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు ఇతర అధికారులకు సూచించారు. ఈ క్రీడలను జయప్రదం చేసేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, పలు పాఠశాలల ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి సీఎం సహాయనిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన సోమయ్యకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 32వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వీటిని అర్హత గల ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి పటిష్ట చర్యలు

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి**

ఉట్నూర్, ప్రభాతవార్త:



సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్య కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఐటీడీఏ కార్యాలయంలో తన చాంబర్‌లో మత్స్యకారులకు వల, ఇతర సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ మత్స్య కారుల అభివృద్ధికి ఐటీడీఏ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 113 చెరువులలో సొసైటీలను ఏర్పాటు చేసి 3279 మంది మత్స్యకారులకు, మత్స్య శాఖ ద్వారా వల టూ వీలర్ వాహనాలు, తెప్ప, ఐస్ బాక్స్‌లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పెసా కో ఆర్డినేటర్ వసంతరావు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యువసైన్యం అధ్యక్షులు జన్మదిన వేడుకలు


ఆదిలాబాద్, ప్రభాతవార్త:



బోథ్ నియోజక వర్గ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు యువ సైన్యం అధ్యక్షులు మెంచు కాంతారావు జన్మదిన వేడుకలను తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో గల వృద్ధాశ్రమంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఉదారతను చాటుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడు యువ నాయకులు విశ్వజిత్ నాయక్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మా యువ నాయకుడు జన్మదిన వేడుకలు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. అనంతరం కేకును కట్ చేసి కాంతరావుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, డీఆర్ఎస్ నాయకులు సూర్యప్రకాష్, అబ్దుల్లా పోచ్చన్న, రాకేష్ పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాలు నిలిపివేయించిన అధికారులు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని కుంటాల గ్రామం నుంచి మొరం తవ్వకాలు అక్రమంగా జరుగుతున్నాయి. కుంటాల గ్రామంలో రెండు రోజుల నుంచి అక్రమంగా మొరం తవ్వకాలు జరిపిస్తున్నారు. అక్రమంగా తరలిస్తున్న మొరం తవ్వకాల సంఘటన గురించి తహసీల్దార్‌ను వివరణ కోరగా ఎలాంటి అనుమతి లేకుండా మొరం తవ్వకాలు అక్రమంగా చేస్తున్నారని వివరించారు. అంతేకాకుండా నేరడిగొండ మండల ఎంఆర్ఓ పవన్ చంద్ర ఈవిషయంపై యాక్షన్ తీసుకొని మొరం తవ్వకాలను నిలిపివేయడం జరిగింది.

## పోలీసు అమరులు చేసిన త్యాగాలు మరువలేనివి

**-జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పని చేసి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో గల అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల చేసిన త్యాగాలను స్మరించుకుంటూ స్తూపానికి పుష్పలను సమర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి శ్రద్ధాంజలి సంఘటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు, బి. రాములు నాయక్, సమయ్ జాన్‌రావు, ఆదిలాబాద్ డీఎస్పీ వి ఉమేందర్, సీఐలు కె. పురుషోత్తం, కె.సత్యనారాయణ, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ డి. వెంకటి, ఎం. శ్రీపాల్, ఎస్సైలు అన్వర్ ఉల్ హక్, జి. అప్పారావు, అశోక్ పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డిని కలిసిన నల్ల రత్నాకర్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈయనను బీజేపీ జిల్లా రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి, బోథ్ నియోజక వర్గ నాయకులు గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకాటి దశరథ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. రాష్ట్ర నాయకులు రాజగోపాల్‌రెడ్డి దగ్గర బీజేపీ పార్టీ బలోపేతానికి కావాల్సిన సూత్రాలను అడిగి తెలుసుకున్నారు.

## రైస్‌మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్‌యూనియన్ ధర్నా

నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



డివిజన్‌లోని రైస్‌మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేతనాల పెంపు కోసం జరుగుతున్న మొదటి రోజు సమ్మె సందర్భంగా నర్సంపేట లేబర్ కార్యాలయం ముందు ధర్నా జరిగి, లేబర్ ఆఫీసర్ మహాబూబ్‌కు సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు, కామ్రేడ్ మోడం మల్లేషం, మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు తాళ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గిన్నారపు కుమారస్వామి, కోశాధికారి దిడ్డి బుచ్చి రాములు, ఉపాధ్యక్షులు మేడిపల్లి కిరణ్, గురిజాల వెంకటరెడ్డి, ముఖ్య సలహాదారులు పోశాల కోటేశ్వర్, పెరుమాండ్ల నర్సయ్య, సహాయ కార్యదర్శి నల్ల శ్రీను, గందం శరత్‌బాబు, దూలం సాంబయ్య, కార్యవర్గ సభ్యులు అనుముల సురేందర్, కాటిపాక యాకయ్య, మండల స్వామి, కంచర్ల సమ్మయ్య, భువనగిరి సురేష్, సముద్రాల స్వామి పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త



## 108, 102 ద్వారా మెరుగైన సేవలు అందించాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని 108, 102 ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, ఫ్లిట్ కో ఆర్డినేటర్ జనార్దన్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పర్యవేక్షించి రికార్డులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిబ్బంది పనితీరును అభినందించి ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలందించాలన్నారు. అనంతరం సలహా సూచనలు సేవల నాణ్యత ప్రమాణాలు పెంపొందించడంలో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇయాంటీ సాయినాథన్, శ్రీకాంత్, ప్రవీణ్, పైలెట్ లకన్, అశోక్, దుబ్ల సింగ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని మండల కో ఆప్షన్ సభ్యులు మిర్జా జిలానీ బెగ్ అన్నారు. బుధవారం సామాజిక కార్యకర్త ఎండి జునేద్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల కో ఆప్షన్ సభ్యులు మిర్జా జిలానీ బెగ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి పేరు గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మడావి భీంరావ్, భీం ఆర్మీ ఖానాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు పరత్‌వాగ్ దత్త, దళిత సంఘాల నాయకులు భవలే సత్యానంద్, సావంత్ రాజవర్ధన్, ముస్తఫా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరుణ్‌రెడ్డి బదిలీని వెంటనే రద్దు చేయాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి బదిలీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి ఉట్నూర్ ఐటీడీఏ పీఓగానే కొనసాగించాలని ఆదివాసీ హక్కు పోరాట సమితి తుడుందెబ్బ ఆదిలాబాద్ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు. ఈసందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు గోడం గణేష్ మాట్లాడారు. ఆదివాసీలతో కలిసి పని చేస్తున్న క్రమంలో వారి సమస్యలు పరిష్కరిస్తున్న సమయంలో పీఓను బదిలీ చేయడం సరైనది కాదన్నారు. వెంటనే బదిలీని రద్దు చేసి ఉట్నూర్ పీఓగానే కొనసాగించాలని అన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనల కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ నాయకుల గోడం గణేష్, ఉయిక సంజీవ్ పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం

**-ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్**

జన్నారం, ప్రభాతవార్త



ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని, దీని కోసమే మన ఊరు–మన బడి కార్యక్రమంను సీఎం కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఖనాపూర్ ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ అన్నారు. మన ఊరు–మన బడి పథకంలో రూపు దిద్దుకున్న పాఠశాలను ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు ఉండాలన్న ఉద్దే శ్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశ పెట్టిన మన ఊరు మన బడి పథకంలో భాగంగా జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూపురేఖలు మార్చి నూతన హంగులతో తీర్చిదిద్ది బుధవారం రోజున ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే అజ్మీరా రేఖశ్యామ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు చూసి అభినందించి సరదాగా చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వం పాఠశాలల రూపురేఖలు మారాయని అన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి సరదాగా ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జక్కు భూమేష్, ఎంపీపీ మాదడి సరోజన, ఎంపిటీల ఫోరం జిల్లా అధ్యక్షులు రియాజోద్దిన్, వైస్ ఎంపిపి సూతరి వినయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ సిపతి పద్మ బుచ్చన్న, గొట్ల రాజేష్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ శీలం రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుర్రం రాజారాం రెడ్డి, జనార్ధన్, కోఆప్షన్ సభ్యుడు మునవర్ అలీ, ఎంఇఒ విజయ్ కుమార్, పోనకల్ ఉపసర్పంచ్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భరత్ కుమార్, రజాక్, నర్స గౌడ్ ఉపాధ్యాయులు జాజల శ్రీనివాస్, కట్ట రాజమౌళి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘనకు జైలు శిక్ష

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త



బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులో దండేపల్లి మండలం తానిమాడుగు గ్రామానికి చెందిన మలవత్ రమేష్‌కి తహసీల్దార్ పి.హన్మంతరావు జైలు శిక్ష విధించినట్లు ప్రొహిభిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎస్ బాబా తెలిపారు. గత ఏడాది నాటుసారా విక్రయిస్తూ పట్టుపడిన రమేష్‌ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. మళ్ళీ మరోసారి నాటుసారా రవాణా చేస్తూ పట్టుబడగా కేసు నమోదు చేసి బైండోవర్ ఉల్లంఘించినందుకు నోటీస్ జారీ చేసి జరిమానాను చెల్లించవల్సిందిగా తెలుపగా అతను జరిమానా చెల్లించక పోవడంతో తహసీల్దార్ హనుమంతరావు జైలు శిక్ష విధించి రమేష్‌ను రిమాండ్ నిమిత్తం ఆదిలాబాద్ జిల్లా జైలుకు పంపినట్లు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ బాబా తెలిపారు.

## పెన్షన్ పరేషాన్

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:



రామకృష్ణాపూర్ పట్టణంలోని అమ్మ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు పట్టణ అధ్యక్షుడు మారేపల్లి నరేష్ వికలాంగుల ఆసరా పెన్షన్ గురించి ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులు ఆసరా పెన్సన్ పైనే ఆధారపడి బ్రతుకుతున్నారు. ఎప్పుడో నెల చివరి రోజుల్లో పెన్షన్ ఇస్తూ అండగా ఉండాల్సిన ప్రభుత్వమే ఆలస్యం చేస్తుందని, ఏ అధికారి దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోగా పట్టించుకోవట్లేదు అని, ప్రభుత్వం దృష్టి పెట్టి పెన్షన్ త్వరగా ఇచ్చి మమ్మల్ని ఆదుకునే విధంగా చేడాలని వికలాంగుల తరుపున డిమాండ్ చేశారు.

## పేద మధ్యతరగతి ప్రజల బడ్జెట్

**-బిజేపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023–24 బడ్జెట్ పేద మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఉందని బిజేపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 20 లక్షల కోట్ల రూపాయలు కేటాయించడం హర్షించదగిన విషయమన్నారు. విద్యారంగానికి పెద్ద పీట వేసిన ఈ బడ్జెట్ నిరుద్యోగులకు మేలు చేకూర్చే విధంగా ఉందన్నారు. రైల్వే శాఖకు 2 లక్షల 40 వేల కోట్లు కేటాయించడం, మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా, ఆదాయ పన్ను రాయితీని 5 లక్షల నుంచి 7 లక్షలకి పెంచడం జరిగిందన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన దేశ నిర్మాణానికి సూచికని నరేంద్ర మోడి నేతృత్వంలోని బిజేపి ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి విశేషంగా కృషి చేస్తుందని అన్నారు.

## నేడు గూడెం సత్యనారాయణ స్వామికళ్యాణం

**-పట్టు వస్త్రాలు సమర్పించనున్న ఎంఎల్ఏ దివాకర్ రావు దంపతులు**

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:



మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని గూడెం సత్యనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం నేడు గోధూళిక సుము హూర్తమున సాయంత్రం 5గం॥లకు అంగ రంగా వైభవంగా జరుగనుందని ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాస్ తెలిపారు. సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాలు పురస్కరించుకుని ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ అంతర ప్రాంగణంలో శోభాయమానంగా కళ్యాణ వేదికను భారీగా తీర్చిదిద్దారు. స్వామి కళ్యాణం వేలాది మంది తిలకించేందుకు ప్రత్యేకంగా పందిర్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ చేశారు. కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు వచ్చిన భక్తులకు స్వామి తీర్థ ప్రసాదాలు అందజేయనున్నారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మంచిర్యాల శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దండేపల్లి ఎస్సై సాంబమూర్తి ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాట్లు చేశారు. అలాగే స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో సప్తాహ భజన నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహన అధికారి సంకాటల శ్రీనివాస్, రేనవేషన్ కమిటీ సభ్యులు రాజ గురువయ్య, నస్పూరి దీప్ చంద్‌లు తెలిపారు.

## కార్పోరేట్ శక్తులకు, బడా పెట్టుబడిదారులకు అనుకూలమే కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

**-ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ**

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



పార్లమెంట్‌లో బుధవారం ప్రవేశపెట్టిన 2023–24 బడ్జెట్ కార్మిక, కర్షక, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాలపై భారం మోపే బడ్జెట్‌గా ఉన్నదని, మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు ఈ బడ్జెట్ రూపొందించారని, అధిక ధరలు, నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు, విద్యా, వైద్యం తదితర అనేక సమస్యలు ఈ దేశంలో విలయతాండవం చేస్తూన్నాయని, నిప్పుల మీద నీళ్ల చల్లినట్లు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి మొసలి కన్నీరు కారుస్తూ ప్రజల పైన కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని, కార్పొరేట్ శక్తులకు, బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా మాత్రమే ఈ బడ్జెట్‌ను రూపొందించారని, ఇది పూర్తిగా ఈ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేంగా ఉన్నదని, ఈ ప్రభుత్వం ఎన్నటికీ ప్రజలకు అనుకూల ప్రభుత్వం కాదని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ఈ బడ్జెట్‌తో నిరూపించుకున్నదని, ఇది పాలకుల నిజస్వరూపానికి నిదర్శం అని సబ్బని కృష్ణ అన్నారు.

# మంచిర్యాల వార్త

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:



దండేపల్లి మండల కేంద్రంలో 2023 నూతన సంవత్సర పూసల చైతన్య వేదిక క్యాలెండర్‌ను దండేపల్లి మండల పూసల వేదిక అధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా పూసల చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు ముద్రకోల రవి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూసల సంగం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుడ్ల సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ముద్రకోల సురేష్, చీర్ల రమేష్, సభ్యులు చీర్ల తిరుపతి, పొదిల శ్రీనివాస్, పసలోటి శ్రీకాంత్, ఖమ్మం అంజన్న, కావేటి సత్తన్న, చీర్ల గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు–మన బడి, మన బస్తి– మన బడి కార్యక్రమంలో భాగంగా తాండూర్ మండలం గోపాల్ నగర్‌లో 22 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బెల్లంపల్లి శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రణయ్, జడ్పీటీసీ బానయ్య, సర్పంచ్ బక్కమ్మ, కోఆప్షన్ సభ్యుడు రహేమత్ ఖాన్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల విద్యాధికారి ప్రభాకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి ఖిల్లాని పర్యవేక్షించిన మందమర్రి సిఐ

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:



ఈ నెల 3వ తేది నుండి 5వ తేది వరకు జరగబోయే గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా బందోబస్తుకు సంబంధించిన పర్యవేక్షణను బుధవారం రోజున మందమర్రి సిఐ ప్రమోద్ రావు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకొని వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆదివాసి జిల్లా ప్రెసిడెంట్ నాయక్ పోడ్, ఎల్ రాజు నాయక్, రామకృష్ణాపూర్ ఏఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆలోచన అదిరింది..!

- వాగుపై కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు
- సొంత ఖర్చులతో ఏర్పాటుచేసుకున్న రైతులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : సుద్దవాగు దాటి వెళ్లేందుకు బ్రిడ్జి లేక రైతులు నానా తంటాలు పడాల్సి వచ్చేది. కాని రైతులు ఆలోచించిన విధానం అందరికి ఆకట్టుకుంటోంది. ఎన్నో ఏళ్లుగా వాగుపై బ్రిడ్జిలేక అవస్థలు పడ్డ రైతులు తమ సొంత ఖర్చులతో కేబుల్ బ్రిడ్జిని ఏర్పాటుచేసుకున్నారు. నిర్మల్ జిల్లా భైంసా మండలం కత్గాం గ్రామ రైతులు గ్రామం మీదుగా సుద్దవాగు వెళ్తుంది. అయితే ఈ వాగు దాటి 800 ఎకరాల భూమి ఉండగా .. వందమంది రైతులు అవస్థలు పడుతున్నారు. గతేడాది వాగు దాటుతూ షేక్‌బాబు అనే రైతు కూడా మృతిచెందిన సంఘటన ఉంది. బ్రిడ్జి కోసం పలుమార్లు ఎమ్మెల్యే, అధికారులకు విన్నవించినా ఫలితం దక్కలేదు. వాగులో ఎప్పుడు నీరు ఉండడంతో ఇబ్బంది పడుతున్న క్రమంలో దేగ్లూర్ నాగేష్ అనే రైతు తన సొంత ఖర్చులతో కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు చేశాడు. తనతోపాటు ఇతర రైతులకు ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో ఈ ఆలోచన చేసినట్లు నాగేష్ తెలిపారు. ఇటీవల కాశ్మీర్ వెళ్లిన తను ఈ నిర్ణయం తీసుకున్నాడు. నాగేష్‌కు కేబుల్ బ్రిడ్జి గుర్తుకొచ్చి.. గత వారం రోజులుగా తాడు, కట్టెలు, బల్లలతో కూడిన బ్రిడ్జి తయారు చేశారు. మొత్తం నిర్మాణం పూర్తయి, ఈ బ్రిడ్జి మీదుగా రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంతో దూరభారం తగ్గినట్లు రైతులు పేర్కొంటున్నారు.

# అట్టహాసంగా మన ఊరు-మనబడి పాఠశాలలు ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలోని ఎల్లపెల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో మండల ప్రాథమికోన్నత పాఠశాల ఎల్లపెల్లిని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన జిల్లాలో మన ఊరు -మన బడి కింద 260 పాఠశాలలు మొదటి విడతలో ఎంపిక కావడం జరిగిం దని, అందులో నుంచి 105 పాఠశాలలు అన్ని పనులు పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో మండలానికి రెండుచొప్పున ఎంపికైన 38 మోడల్ పాఠశాలలో ముఖ్యమంత్రి నిర్ణయించిన విధంగా మొదటగా జిల్లాలోని ఎల్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఈ వేదిక నుంచి ప్రారంభం చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే ముధోల్, ఖానాపూర్‌లలో కూడా ఎమ్మెల్యే ఈరోజు కొన్ని మోడల్ పాఠశాలలు ఏర్పాటుచేస్తారని తెలిపారు. ఈ పథకం కింద మొత్తం 12 రకాల మౌళిక వసతులు కల్పిం చనున్నారు. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, కాంపౌండ్‌వాల్, గ్రీన్ చాక్‌బోర్డులు, డ్యూయల్ డెస్క్ బెంచీలు, కిచెన్‌షెడ్‌లు, ఫ్లోరింగ్, చిన్న చిన్న మరమత్తులు వంటి పనులు చేపట్టి చక్కని రంగులు వేసి పాఠశాలనఉ అందంగా తీర్చిదిద్దడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోర్టోరల్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, గ్రామ సర్పంచ్ అల్లోల రవీందర్‌రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మెన్ ఎ.శంకర్, ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌గా వరుణ్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా కర్నాటి వరుణ్‌రెడ్డి బుధవారం రోజున బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు జిల్లా కలెక్టర్‌గా పని చేసిన ముషారఫ్ ఫారూఖీ అలీ బదిలీ అ యిన విషయం తెలి సిందే. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఐటిడిఎ పివోగా పనిచేస్తున్న వరుణ్‌రెడ్డి నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు. అదనపు కలెక్టర్ రాంబాబు, కలెక్టర్ కార్యాలయ అధికారి లోకేష్‌లు నూతన కలెక్టర్‌కు సాదర స్వాగతం పలికారు. వారి ఆధ్వర్యంలో వరుణ్‌రెడ్డి కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. పలు శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

## గురుకుల ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

నిర్మల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫినగర్‌లో గల మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల నందు పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితలను సాధించడం కోసమని నూతన ప్రశ్నాపత్రం విధానాలపై చర్చించడానికి జిల్లాలో ఉన్నటువంటి వివిధ మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాళ్లు మూడు రోజులు అంతర్గత శిక్షణ కార్యక్రమం ఉంటుందని, నిర్మల్ జిల్లా డిసివో సంతోష్ కుమార్ తెలిపారు. మొదటి రోజు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, భాషా విషయాలపైన ఉపాధ్యాయులకు 10/10 జిపి విద్యార్థులకు వచ్చేవిధంగా మెలకువలను నేర్పించారు. రెండవ రోజు ఫిజికల్ సైన్స్, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులకు మూడవ రోజు బయోలాజికల్ సైన్స్, సాంఘీకశాస్త్రం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ బాలికల పాఠశాల ఎస్‌వో మోహన్, దిలావర్‌పూర్ బాలుర పాఠశాల ఎస్‌వో నంద కుమార్, భాష రిసోర్స్ పర్సన్ తెలుగు అమృత, హిందీ అనీల్‌కుమార్, ఇంగ్లీష్ ఉషాకిరణ్, వివిధ పాఠశాలల భాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో బీజేపీ 3 స్థానాలు గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలో భారతీయ జనతాపార్టీ మూడు స్థానాల్లో గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షురాలు రమాదేవిలు అన్నారు. బుధవారం రోజు నిర్మల్ జిల్లాలోని కొండాపూర్ ఉమామహేశ్వర బ్యాంకెట్ హాల్‌లో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంను డాక్టర్ పడకంటి రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగతంగా రాష్ట్రంలో పార్టీ పరిస్థితులు, జిల్లాలో పరిస్థితులు, పార్టీ అభివృద్ధి కొరకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. బూత్ స్థాయిలో పార్టీ పటిష్టం ఏవిధంగా ఉండాలి, కార్యకర్తలకు నిర్మాణం విషయాలపై చర్చించడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు ఇందులో రాజకీయ తీర్మాణం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా సహాయ ఇంచార్జి మ్యాన మహేష్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, పడిపెల్లి గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓం ప్రకాష్ లడ్డ, మాజీ మున్సి పల్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటిసి జానుబాయి, నాయకులు హరినాయక్ మోహన్ పటేల్ ఉన్నారు.

# నిర్మల్ వార్త



## రోడ్డు ప్రమాదంలో ఆశా కార్యకర్త మృతి

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలోని జవ్వల(బి) గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆశా కార్యకర్త మృతిచెందింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కర్బాల గ్రామానికి చెందిన గాడేకర్ ఉజ్వల (41) ఆశా కార్యకర్త రోజు మాదిరిగానే బుధవారం రోజు ఉదయం తెలిసిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై జవ్వల(బి) ఆరోగ్య ఉప కేంద్రానికి బయలుదేరింది. జవ్వల(బి) గ్రామ సమీపంలో ఉజ్వల చీర కొంగు బైకులో ఇరుక్కుని కింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ముధోల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న ఆశా కార్యకర్తల సంఘం, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో మృతురాలికి ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. విధులకు వెళ్తూ మృతిచెందిన ఉజ్వల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సిహెచ్‌వో అబ్బాస్ ఘటనా స్థలానికి చేరుకుని మృతురాలి కుటుంబానికి 2 లక్షలు అందిస్తామని హామీనివ్వడంతో ఆందోళన విరమించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.విక్రమ్ తెలిపారు.

## అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట పూర్తిగా ధ్వంసమైన సంఘటన నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో జరిగింది. గ్రామ సర్పంచ్ జంగం వీరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు ఇస్తారి తన రెండు ఎకరాల భూమిలో మొక్కజొన్న పంట వేయగా, మంగళవారం అర్ధరాత్రి సమయంలో అడవిపందులు దాడిచేసి ఎకరం మొక్కజొన్న పంటను ధ్వంసం చేశాయని అన్నారు. అప్పులు తెచ్చి, రెండు ఎకరాలలో మొక్కజొన్నపంట వేశానని, అడవిపందుల దాడితో ఎకరం పంట నాశనమైందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నారు.

## కేంద్ర బడ్జెట్ పెద్దలకు దోచిపెట్టేలా ఉంది

- ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త



కేంద్ర బడ్జెట్ పేదలకు నిరాశను కలిగించింది. పెద్దలకు దోచిపెట్టేలా ఉం దని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమ ర్శించారు. కేంద్రమంత్రి నిర్మలా సీతా రా మన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. సామాన్యులకు పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. సామాన్యులకు మేలు కలిగించే అంశాలేవి బడ్జెట్‌లో కని పించడం లేదని, పేదల సంక్షేమం, సబ్సీడీల గురించి పట్టించుకోలేదని అన్నారు. పేదల సంక్షేమం, పథకాలకు నిధులు కేటాయించకుండా, వ్యాపా రాలకు మేలు చేసేలా పన్నులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. బడ్జెట్‌లో తెలంగాణకు ఒరిగింది ఏమీలేదని, విభజన హామీలమీద ఎలాంటి ప్రకటన చేయలేదని మండిపడ్డారు. ఇలాంటి బడ్జెట్‌తో దేశంలో ద్రవ్యో ల్బణం, నిరుద్యోగం మరింత పెరుగుతాయని బడ్జెట్‌పై విమర్శించారు.

# భక్తుల కొంగు బంగారం శ్రీభక్త మార్కండేయ దేవాలయం





**- 47వ బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయం ముస్తాబు**
**- నేటి నుంచి 5 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు**
**- అధిక సంఖ్యలో పాల్గొననున్న భక్తులు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కోరిన కోరికలు తీర్చే శ్రీ భక్త మార్కండేయ దేవాలయ 47వ బ్రహ్మోత్సవ వేడుకలు గురువారం నుండి సోమవారం 5 రోజులు ఘనంగా నిర్వహించనున్నారు.పట్టణ నడి బొడ్డున ఉన్న శ్రీ భక్త మార్కండేయ దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరజిల్లుతోంది.సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ ఆలయం జిల్లా కేంద్రంలో దివ్య క్షేత్రంగా వెలుగుతుంది.47వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని పద్మశాలి సేవా సంఘం,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు.కాగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రి మాత,శ్రీ భక్త మార్కండేయుడు,శ్రీ సీతారామాంజనేయ స్వామి,దత్తాత్రేయుడు,గణపతి స్వామి,హనుమాన్ స్వామి,కొలువై ఉన్నారు.నిత్యం భక్తులు ఈ ఆలయానికి వస్తూ పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయం కిటకిటలాడుతూ ఉంటుంది.అయితే గురువారం 02 ఫిబ్రవరి 2023 నుంచి ఈనెల 06వ తేది వరకు ఆలయంలో 5 రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకులను వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు.మొదటి రోజు గురువారం రోజున ఉదయం 8.05 ని.లకు గణపతి పూజ,స్వస్తి పుణ్యాహవాచనం, కంకణధారణ, ఋత్విక్ వర్ణనం, నవగ్రహ చతుషష్టి యోగిని, వాస్తుక్షేత్రపాలక, లింగతోభద్ర దేవతల స్థాపన, సాయంత్రం నుండి సామూహిక విష్ణు సహస్రనామం ధ్వజారోహణంతో పాటు శుక్రవారం ఉ.8.00 ని.లకు పునర్వసు నక్షత్రమున శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సామూహిక లలిత సహస్రనామ పారాయణం,మాతలచే కుంకుమ పూజ,బలిహరణ రాత్రి అన్నదానం మరుసరి రోజు మంగళవారం,శనివారం ఉదయం 8.00ని.లకు స్థాపిత దేవతల హోవనం, మాన్యుసూక్తి హవానం, సాయంత్రం 5.00 గంటలకు సామూహిక శివ సహస్రనామం, బలిహారణ, డోలోత్సవం, వేద సదస్సు, రాత్రి అన్నదానం అలాగే ఆదివారం ఉదయం 9.00 గంటలకు రుద్రాభిషేకం,సాయంత్రం 5.00 గంటలకు సామూహిక శ్రీరామ రక్షా స్తోత్రం, రుద్రహోవనం, పంచసూక్త హవనం, బలిహోరణ, వసంతోత్సవం, రాత్రి దీపాలంకరణ, అన్నదానం, తదనందతరం సోమవారం హోవనం, బలిహారణ, మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి, అన్నదానం, సాయంత్రం 5.00 గంటలకు నాకబలి, ధ్వజారోహణం, కుంభోద్వాసన, దేవతాప్రోక్షణ రాత్రి 8.00 గంటలకు పల్లకిసేవా ఏకాంత సేవా కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తుందని పద్మశాలి సేవా సంఘం ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఐదు రోజుల పాటు వేడుకలు బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు మేడిపెల్లి శ్రీనివాస్ శర్మపాటు, శ్రీ తిగుళ్ల విష్ణుశర్మ, ఆంజనేయ శర్మ,ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల వేడుకలు నిర్వహించనున్నారు.

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న
# కరీంనగర్ సిపి సుబ్బారాయుడు



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని బుధవారం కరీంనగర్ సిపి సుబ్బారాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో అర్చన, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వచనం చేశారు. సిపి వెంట కరీంనగర్ రూరల్ ఏసిపి తాండ్ర కరుణాకర్ రావు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఈవో వెంకటేష్, ప్రధాన అర్చకులు రఘు, ఉప ప్రధానార్చకులు చిరంజీవి, స్వామి, ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టర్ జి.రవి నాయక్‌ని సన్మానించిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ మహబూబ్ నగర్‌కు బదిలీ కాగా బుధవారం వారిని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి మొక్కను అందజేసి శాలువాతో సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడంలో వారి కృషి అభినందనీయమని అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్‌లో జగిత్యాల జిల్లా రెండవ స్థానంలో రావడానికి వారి కృషి ప్రధాన కారణమని అన్నారు.కరోనా క్లిష్ట పరిస్థితుల్లో సైతం మూడు సార్లు కరోనా సోకిన కూడా బెదరకుండా జగిత్యాల జిల్లా ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యాధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారని కరోనా కట్టడిలో వారి పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు.జగిత్యాల జిల్లాలో ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపారని కొనియాడారు.పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి,హరితహారం,డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు,రైతు వేదిక నిర్మాణాలు, తదితర ప్రభుత్వ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు.

## బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపులో
# ఆల్‌టైం రికార్డు సృష్టించిన సింగరేణి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపులో సింగరేణి ఆల్‌టైం రికార్డు సృష్టించింది. జనవరి నెలలో సింగరేణి చరిత్రలోనే ఆల్ టైం రికార్డ్‌గా 68.4లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసింది. గతంలో 2016 సంవత్సరం మార్చి నెలలో చేసిన 64.7లక్షల టన్నుల బొగ్గు రవాణాయే ఇప్పటి వరకు గరిష్ట రికార్డును నమోదు అయ్యింది. 11 ఏరియాల నుంచి సగటున రోజుకు 39 రైళ్ల ద్వారా 1216 రేకుల ద్వారా బొగ్గు రవాణా జరిపారు. అదేవిధంగా ఓసిపిల్లో ఓబి తొలగింపులో కూడా సింగరేణి కొత్త రికార్డు సాధించింది. కంపెనీ చరిత్రలోనే మంగళవారం ఉదయం షిఫ్టు మొదలుకొని రాత్రి షిఫ్ట్ వరకు అత్యధికంగా 16.67లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని తొలగించి రికార్డును సృష్టించింది. గత నెల జనవరి 30వ తదీన సాధించిన 15.75లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి ఇప్పటి వరకు గరిష్టంగా ఉండగా, ఈ రికార్డును తిరగరాసింది. సంస్థ సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ, సంతోషం వ్యక్తం చేశారు.

# పర్లపల్లిలో మన ఊరు - మన బడి పాఠశాల ప్రారంభం



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు కు దీటుగా తీర్చిదిద్దుతున్నట్లు జడ్పి సీఈవో ప్రియాంక అన్నారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా పర్లపల్లిలో అభివృద్ధి చేసిన పాఠశాల జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, స్థానిక ఎంపిపి కేతిరెడ్డి వనితతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల వసతులు, అధునాతన సౌకర్యాలు కల్పించేందుకు మన ఊరు మన బడి కార్యక్రమంలో పనులు చేస్తోందన్నారు. అన్ని పాఠశాలలో దశల వారీగా 12 రకాల మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. భవనాల మరమ్మత్తులు, అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్డు, కాంపౌండ్ వాల్సు నిర్మాణం, లైటింగ్, ఫర్నిచర్, గ్రీన్ బోర్డులు, డిజిటల్ తరగతి గదులు, పరిశుభ్రమైన తాగునీరు. పచ్చని పరిసరాలతో పాఠశాలలను ఆధునికరించాలని వివరించారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవీందర్ రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ మంజుల, ఎంపిటిసి ముప్పిడి సంపత్ రెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ రాజేష్, ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో 70 కిలోల గంజాయిని పట్టుకున్న పోలీసులు

మొదటి పేజీ తరువాయి...

జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎస్పీ మాట్లాడుతూ మహబుబాబాద్ నుండి జగిత్యాల మీదుగా నిర్మల్‌కు ఎవరికి అనుమానం రాకుండా రాజస్థాన్‌కు చెందిన అంబులెన్స్‌లో తరలిస్తున్న గంజాయి సంచులను సారంగాపూర్ పోలీసులు పట్టుకున్నారు.సారంగాపూర్ ఎస్సై మనోహర్‌రావు తన సిబ్బందితో బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అటుగా వెళ్తున్న అంబులెన్సు వాహనాన్ని పోలీసులు ఆపగా అందులో నలుగురు వ్యక్తులు అనుమానస్పదరీతిలో ఉన్నారని తెలిపారు.వాహనాన్ని తనిఖీ చేయగా నాలుగు బ్యాగులు కనిపించగా వారిని విచారించగా అందులో గంజాయి ఉన్నట్లు చెప్పారు.విషయం తెలుసుకున్న జగిత్యాల రూరల్ సిఐ కృష్ణకుమార్ సంఘటన స్థలానికి వెళ్లి సారంగాపూర్ తహశీల్దార్ సమక్షంలో నలుగురు వ్యక్తులు నేరాన్ని ఒప్పుకున్నారని ఎస్పీ వివరించారు.ఇందులో మహబూబాబాద్ జిల్లా కురవి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గోపి,సందీప్‌లు కాగా వారు జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో గంజాయి అమ్మకం ద్వారా పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని మధ్య వర్తుల ద్వారా రాజస్థాన్‌కు చెందిన రాకేష్ కుమార్,సునీల్ కుమార్‌లను ఫోన్ ద్వారా పరిచయం చేసుకొని ఆన్లైన్‌లో డబ్బులు తీసుకున్నారని తెలిపారు.గోపి,సందీప్‌లిద్దరు 70 కిలోల గంజాయిని రాకేష్,సునీల్‌లకు అప్పగించి రాజస్థాన్‌కు వెళ్లారని నిశ్చయించుకుని తెలంగాణ సరిహద్దు దాటే వరకు గోపి,సందీప్‌లు వస్తామని చెప్పి ఎవరికి అనుమానం రాకుండా అంబులెన్సులో మహబూబాబాద్ నుండి బయలుదేరి జగిత్యాల-నిర్మల్ మీదుగా వెళ్లే క్రమంలో సారంగాపూర్ వద్ద పోలీసులు పట్టుకొని అంబులెన్సు,గంజాయి,4 సెల్‌ఫోన్‌లు,30600 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్పీ భాస్కర్ వివరించారు.విలేకరుల సమావేశంలో జగిత్యాల డిఎస్పీ ప్రకాష్,జగిత్యాల రూరల్ సిఐ కృష్ణకుమార్,సారంగాపూర్ ఎస్సై మనోహర్‌రావు,పోలీస్ సిబ్బంది వెంకటయ్య,రవీంధర్‌రెడ్డి,నరేష్,రవిలను ఎస్పీ అభినందించారు.

# సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్‌ను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కలిసి బొకే అందజేశారు. అనంతరం సమస్యలపై ఆయనతో చర్చించారు. మారుపేర్ల మార్పు చేపట్టాలని, కారుణ్య నియామకపు అభ్యర్థుల వయస్సును 40 సంవత్సరాలకు పెంచాలని, రామగుండం రీజియన్, శ్రీరాంపూర్ ఏరియాలో కార్మిక కుటుంబాలకు సురక్షిత మంచినీటిని అందించాలని కోరారు. సాధ్యమైనంత త్వరలో కొత్త బొగ్గు గనులను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, బైఫర్కులేషన్‌లో భాగంగా సింగరేణి కంపెనీ ఆధ్వర్యంలో రెండు సిమెంట్ ఫ్యాక్టరీలను పెట్టాలని, అందులో ఒకటి రామగుండం ఏరియాలో ఏర్పాటు చేయాలని, తదితర వివరించి పరిష్కారం చేయాలని కోరారు.